RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 123 పేజీలు - 08 మంగళవారం 31 మార్చి 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

- బిజెపి అధ్యక్షుడు నితిన్ నబీ కూడా రాజీనామా



తొలి అక్షరం/పాట్నా,మార్చి 30 : బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శాసనమండలికి సోమవారం రాజీనామా చేశారు. మార్చి 16వ తేదీన ఆయన రాజ్యసభకు ఎన్నికయ్యారు.

మిగతా2లో...

## మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..

- లొంగిపోయిన మవోయిస్ట్ నారాయణరావు
- వారికి పరిహారం అందిస్తామన్న డిజిపి
- ఎపి నక్సల్స్ ఫ్రీ స్టేట్ అని ప్రకటన
- మావోయిస్ట్ ఉద్యమం కనుమరుగైందన్న నారాయణ



2లో

## ప్రధాని మోడీ ఫొటో పెడతాం: సిఎం రేవంత్



తొలి అక్షరం/హైదరాబాద్, 30: సన్న బియ్యం పథకానికి తమ కు ఏటా రూ. 14,500 కోట్ల రూ.ల వ్యయం అవుతున్నదని ముఖ్యమంత్రి తెలిపారు.

మిగతా2లో...

## కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

- ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఆరోపణలు



తొలి అక్షరం/తిరువనంతపురం,మార్చి 30: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ కు బీజేపీ పరోక్షంగా మద్దతిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఎన్నికల్లో పోటీ యూడీఎఫ్‌కు, సీపీఎం–బీజేపీ కంబైన్‌కు మధ్యే జరగనుందని అన్నారు. పట్టంనాంతిట్ట జిల్లాలోని అదూర్‌లో

మిగతా2లో...


## ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

- త్వరలోనే ప్రజలకు క్యాన్సర్ టెస్టుల నిర్వహణ
- 50 శాతం సీట్లు పెంపు వెనక పెద్ద కుట్ర
- దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం చేసే ఎత్తుగడ
- దీనికోసం బిజెపి లక్ష్మణ రాజీనామా చేయాలి
- కెసిఆర్ వల్లనే తనకు మంచి పేరు వస్తోంది
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 30: ఈగల్, హైడ్రా తరహాలో ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థను తీసుకొస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో చట్టాలను అధ్యయనం చేసి పకడ్బందీ వ్యవస్థను రూపొందిస్తామన్నారు. మరోవైపు పంటకు ధర నిర్ణయించే అవకాశం రైతుకు లేకుండా పోయిందని, వారి అవసరాలను ఆసరాగా చేసుకొని దళారులు దోపిడీ చేస్తున్నారని సీఎం వ్యాఖ్యానించారు. రైతుల హక్కులను కాపాడేందుకు కనీస మద్దతు ధర

మిగతా2లో...





## మావోయిస్టు రహిత ప్రాంతంగా బస్తర్

- అభివృద్ధి దిశగా ముందుకు..: కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా

తొలి అక్షరం/న్యూఢిల్లీ,మార్చి 30: బస్తర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టు రహిత ప్రాంతంగా ప్రకటించారు. సోమవారం లోక్‌సభలో ఆయన మాట్లాడారు. మావోయిస్టుల ఏరివేతకు మార్చి 31 డెడ్‌లైన్ అని తెలిపారు. బస్తర్‌లో ప్రస్తుతం మావోయిస్టులు లేరని,

మిగతా2లో...

## ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

- త్వరగా ఒప్పందం కుదర్చుకుని దారికి రావాలి
- మరోమారు తీవ్ర హెచ్చరిక చేసిన ట్రంప్



2లో

## ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

- కోటి ఎకరాల భూ ఆక్రమణకు టెండర్
- ముఖ్యమంత్రి, మంత్రుల భూ దందాకు సామాన్యుల బలి
- వట్టినాగులపల్లిలో బాధితులకు కెటిఆర్ పరామర్శ
- అండగా ఉంటామని హామీ



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 30: సీఎం రేవంత్ రెడ్డి పలుకుబడిని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా భూములు గుంజుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. భూమి బౌండరీలను మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలో వేల ఎకరాలు కబ్జా చేస్తున్నారని తెలిపారు. అధికారులను అడ్డుపెట్టుకుని అరాచకపర్వం చేపడుతున్నారని మండిపడ్డారు. కోటి ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారని అన్నారు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లిలో కేటీఆర్ సహా, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పర్యటించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూ కబ్జా బాధితులను పరామర్శించారు. భూ కబ్జాలకు వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ పోరాడుతుందని బాధితులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వట్టనాగులపల్లిలో

మిగతా2లో...

## రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలపై మండలిలో ఆందోళన

- మంత్రి పొంగులేటి బర్తరఫ్‌కు బిఆర్‌ఎస్ సభ్యుల డిమాండ్
- ఒకరోజు బిఆర్‌ఎస్ సభ్యుల సస్పెన్షన్
- శాసనమండలిలో సభ్యుల సస్పెన్షన్ తొలిసారి



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 30: శాసన మండలిలో బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. అక్రమ మైనింగ్ అంశంలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్ వ్యవహారంపై సభా సంఘం వేయాని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు. ఛైర్మన్ పోడియం వద్దకు వచ్చి ప్లకార్డులు పట్టుకుని ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. దీంతో మంత్రి శ్రీధర్‌బాబు స్పందిస్తూ ఈ అంశంపై సీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు శాసనసభలో సీఎం రేవంత్ స్పష్టం చేశారని చెప్పారు. మరోవైపు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా సభా కార్యక్రమాల నిర్వహణకు సహకరించాలని పదే పదే కోరారు. పెద్దల సభ గౌరవాన్ని కాపాడాలని శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు ఆందోళన కొనసాగించడంతో వారిని సస్పెండ్ చేయాలని మంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో ఈరోజు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలను మండలి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.



## జీవో 317ను వెంటనే రద్దు చేయాలి

- వన్‌టైం రిలీఫ్ కింద స్వస్థలాలకు ట్రాన్స్‌ఫర్ చేయాలి
- గతంలో పిసిసి చీఫ్‌గా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ

తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 30:

హైదరాబాద్: జిఒ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. వన్ టైం రిలీఫ్ కింద ఉద్యోగులను స్వస్థలాలకు బదిలీ చేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం ఆమె సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత అప్పటికే వివిధ ఉమ్మడి జిల్లాలు, జోన్‌లలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రాతిపాదికన కొత్త జిల్లాలు, జోన్‌లలో పోస్టింగ్స్ ఇచ్చారని గుర్తు చేశారు.

## బంగారు గని వద్ద దుండగుల దాడి..70 మంది మృతి



తొలి అక్షరం/హైదరాబాద్ ,మార్చి 30: దక్షిణ సూడాన్‌లో మారణహోమం చోటుచేసుకుంది. రాజధాని జుబాకు సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న జెబెల్ ఇరాక్ బంగారు గని వద్ద గుర్తుతెలియని సాయుధ దుండగులు జరిపిన దాడిలో 70 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య 85 వరకు ఉండొచ్చని కొన్ని అనధికారిక వర్గాలు చెబుతున్నాయి.ప్రాథమిక నివేదికల ప్రకారం, బంగారు గని వద్ద తలెత్తిన ఒక వివాదమే ఈ దాడికి కారణమైంది. సాయుధ దుండగులు

మిగతా2లో...

# బంగారు గని వద్ద దుండగుల దాడి..70 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కసారిగా పౌరులపై విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అనేక మంది తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రాంతంలోని గనిపై దాడి జరగడం ఇది రెండోసారి.దక్షిణ సూడాన్‌లో 2018 శాంతి ఒప్పందం ఉల్లంఘనలు పెరిగిపోతున్న నేపథ్యంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు సాధారణమయ్యాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ గనుల తవ్వకాలు, స్థానిక యువత మధ్య విభేదాలు, వివిధ సాయుధ గ్రూపుల ఆధిపత్య పోరు వంటివి తరచూ ఘర్షణలకు దారితీస్తున్నాయి.ఈ ఘటనపై దక్షిణ సూడాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. అయితే, దేశ మైనింగ్ మంత్రిత్వ శాఖ ఈ దాడిపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించినట్లు సమాచారం. ఈ దాడి దేశంలోని బలహీనమైన శాంతి ప్రక్రియకు మరింత విఘాతం కలిగిస్తుందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# ఆహార కల్తీ నియంత్రణ సరికొత్త వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

చట్టం తీసుకొచ్చినట్లు గుర్తు చేశారు. సోమవారం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. నిత్యావసరాలను అక్రమంగా నిల్వ ఉంచడం హత్యానేరం కంటే ఎక్కువే. ప్రజలకు దొడ్డుబియ్యం ఇవ్వడం వల్ల ప్రయోజనం లేదని గ్రహించాం. 86 శాతం ప్రజలు సన్నబియ్యం పొందుతున్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డు ఇచ్చాం. రైతులకు లాభం చేకూర్చడమే కాదు..పేదల ఆకలి తీరుస్తున్నాం. సన్నబియ్యం పంపిణీతో బ్లాక్ మార్కెట్ మాఫియా తగ్గింది. వాణిజ్య పంటలవైపు రైతులను ప్రోత్సహిస్తున్నాం అని అన్నారు.పంట మార్పిడి విషయంలో రైతులపై ఒత్తిడి తీసుకురామని.. వారికి అవగాహన కల్పిస్తామని తెలిపారు. పేదలకు ఇచ్చే సన్న బియ్యం కోసం రూ.14,560 కోట్లు ఖర్చు పెడుతున్నామని, దాంట్లో కోతలు పెట్టమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పక్కదారి పట్టడం లేదని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యంతో అసెంబ్లీలో అందరికీ మంచి భోజనం పెట్టారన్నారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారని.. తాము మాత్రం వరి వేస్తే బోనస్ ఇస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని పునరుద్ఘాటించారు. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది. దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు. రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పార్టీల సమస్య కాదు. 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలన్నారు. పార్టీలకు అతీతంగా దక్షిణాదిలో కార్యాచరణ ఉండాలి. దేశంలో నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం. దక్షిణాదికి బలం లేదని పెత్తనం చేస్తామంటే.. అది ఎంతకాలమో కొనసాగదు. జాతీయ పార్టీ అయినా, అన్యాయంపై మాట్లాడే స్వేచ్ఛ మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఏదేదో మాట్లాడుతున్నారని.. తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెడతామని ఆయన అంటున్నారని మండిపడ్డారు. మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పెట్టరా? అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గాల పునర్విభజనను 50 శాతం సీట్ల ప్రాతిపదికన చేస్తే దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ దీనిపై వితండవాదం చేస్తున్నారని ఆగ్రహించారు. 50 శాతం సీట్లు పెంచుతున్నామని చెప్పినా ఉత్తర భారతదేశానికి నేరుగా లాభం జరుగుతుందని ఆరోపించారు. యోజకవర్గాల పునర్విభజన జరిగితే సౌత్ ఇండియా అవసరం లేకుండా పోతుందని విమర్శించారు. ఇది పార్టీల సమస్య కాదని.. సౌత్ ఇండియా, ప్రజా సమస్యని చెప్పుకొచ్చారు. దక్షిణ భారత ప్రజల కోసం లక్ష్మణ్ రాజీనామా చేయాలని.. సౌత్, నార్త్ మధ్య అంతరం పెరగొద్దని హితవుపలికారు. తిరుగులేని పాలన వస్తే నియంతృత్వం వస్తుందని.. అది జరగటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. దేశంలో బ్రూటల్ మెజార్టీ కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని.. బీజేపీ నాయకులు దీనిపై అవగాహన తెచ్చుకోవాలని హితవుపలికారు. బాగా పని చేస్తున్న సౌత్ ఇండియాను శిక్షించాలని చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వల్లే తనకు గుర్తింపు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ లేకపోతే తాను చేసిన మంచి పనులు ప్రజలకు తెలిసేవి కాదని చెప్పారు. రావణుడి చెడు వల్లే రాముడి గొప్పతనం తెలిసిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకొంటున్నారని అందరూ అంటున్నారని.. ఆయన్ను గృహ నిర్బంధం చేశారని తనకు అనుమానంగా ఉందన్నారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు తాను కేరళలో ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. తనకు, కేసీఆర్‌కు పోలిక లేదని.. ఎన్నికల వేళ తాము ఏం చెప్పామో అదే చేస్తున్నట్లు తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా మీడియా సామాజిక బాధ్యత తీసుకోవాలని సూచించారు. రూ.500ల గ్యాస్ విధానంలో ఎలాంటి మార్పులు లేవని గుడ్ న్యూస్ చెప్పారు. కేంద్రం సెస్ పేరుతో వసూలు చేస్తున్న డబ్బులు రాష్ట్రానికి ఇవ్వడం లేదని.. 34 శాతం మాత్రమే తిరిగి ఇస్తున్నారని మండిపడ్డారు. కేంద్రానికి నచ్చిన రాష్ట్రాలకు మాత్రమే సెస్ ఇస్తున్నారని ఆరోపించారు.

# ముంచుకొస్తున్న మంచినీటి సమస్య !

(మొదటి పేజీ తరువాయి)

సతీశ్ షా కుటుంబం 60 ఏళ్లుగా ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రూ.1400 కోట్ల విలువ చేసే భూమిపై పొంగులేటి కన్ను పడిందని పేర్కొన్నారు. స్థలం ఇచ్చే ఉద్దేశం లేదని షా కుటుంబం తెలిపిందని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో మీ ల్యాండ్ పోయిందని బెదిరింపులకు గురి చేశారని చెప్పారు. ఓ అక్రమార్కున్ని అడ్డం పెట్టుకుని 27 ఎకరాల భూమిని గుంజుకునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జేసీబీలతో వచ్చి గోశాలను కూల్చేశారని.. కాంపౌండ్ వాల్ కూలగొట్టారని అన్నారు. సతీశ్ షాను ఇక్కడే సజీవంగా పాతిపెడతామని బెదిరించారని తెలిపారు. అజీబుల్లా ఖాన్ అనే సిన్సియర్ అధికారి వీరికి రక్షణ కల్పించారని పేర్కొన్నారు. తెల్లారే ఆ నిజాయితీ పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేశారని చెప్పారు. దశాబ్దాలుగా ఇక్కడే ఉంటున్నామని వట్టినాగులపల్లి బాధితుడు సతీశ్ షా తెలిపారు. 1968 నుంచి భూములను సాగు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. పొంగులేటి హర్ష రెడ్డి వచ్చి రోడ్డుకు స్థలం ఇవ్వాలని అడిగాడని చెప్పారు. అందుకు నిరాకరించడంతో కొన్ని రోజుల తర్వాత శ్రీనివాస్ రెడ్డి వచ్చారని తెలిపారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా మా భూమి సర్వే చేయించాడని అన్నారు. సర్వే నోటీసులను హైకోర్టు కూడా కొట్టివేసిందని పేర్కొన్నారు. మా మనుషులపై దాడులు చేసి గూండాలు బెదిరించారని తెలిపారు. హైకోర్టుకు వెళ్తే పోలీస్ ప్రొటెక్షన్ ఇవ్వాలని ఆదేశించిందని తెలిపారు.దీపావళి పండుగ తర్వాత నుంచి చాలా ఆందోళనగా ఉన్నామని వట్టినాగులపల్లి బాధితురాలు పల్లవి షా తెలిపారు. మా భూమి ఇవ్వాలని పొంగులేటి మనుషులు కోరినా నిరాకరించామని పేర్కొన్నారు. మేం 50 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నాం.. మాకు వేరే జాగా వద్దని అన్నామని చెప్పారు. అక్కడిస్తాం.. ఇక్కడిస్తామని మమ్మల్ని ఎంతో మభ్యపెట్టారని తెలిపారు. కిలోమీటర్ ఉన్న కాంపౌండ్ వాల్‌ను రాత్రికి రాత్రే కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని తెలిపారు. అదే రోజు రాత్రి 70 మంది గూండాలు వచ్చి మా గార్డులను బంధించారని వాపోయారు. మొబైల్స్ గుంజుకున్నారు. తెల్లవారుజాము వరకు నిర్బంధించారని తెలిపారు. ఇక్కడి నుంచి వెళ్లకపోతే నరికిపారేస్తామని బెదిరించారని అన్నారు. మాకు అండగా ఉన్న పోలీసు అధికారిని ట్రాన్స్‌ఫర్ చేయించారని తెలిపారు. మాకు అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు ఉన్నా కూడా విధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు.

# రాబోయే మూడేళ్లలో రూ.70 వేల కోట్లతో రోడ్లు: మంత్రి వెంకట్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 30 : హ్యామ్ విధానంలో వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం గ్రామీణ రోడ్లతో రైతులు, విద్యార్థులు, రోగులకు మెరుగైన సౌకర్యాలు జాతీయ రహదారుల విస్తరణతో రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతం గేమ్ ఛేంజర్‌గా మారనున్న ట్రిబుల్ ఆర్, గ్రీన్ ఫీల్ ఎక్స్‌ప్రెస్‌వే అసెంబ్లీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మన తెలంగాణ/హైదరాబాద్: రాబోయే మూడు సంవత్సరాల్లో 70 వేల కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మంత్రి రోడ్లు భవనాలు శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, లక్ష్యాలు గురించి శాసన సభలో ప్రసంగించారు. మంచి రోడ్లు ఉంటే పెట్టుబడులు పెరిగి, ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు. రోడ్ల అభివృద్ధి ద్వారా మార్కెట్ సౌకర్యాలు మెరుగుపడి, పరిశ్రమలు విస్తరించి సమగ్ర ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధితో రైతులకు పంట మార్కెట్‌కు చేరుకునే అవకాశాలు పెరుగుతాయని, విద్యార్థులు విద్య కోసం సులభంగా ప్రయాణిస్తారని, అత్యవసర పరిస్థితుల్లో రోగులు సమయానికి (గోల్డెన్ అవర్ లో) ఆసుపత్రులకు చేరుకోవచ్చని వివరించారు.యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయన్నారు. దేశంలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న విషయం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. మోర్త్ లెక్కల ప్రకారం 2025 సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 4.5 లక్షల రోడ్డు ప్రమాదాల్లో, 1.6 లక్షల మంది మరణించారని తెలిపారు. రాష్ట్రంలో 22,441 ప్రమాదాలు జరిగి 6,221 మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. డబ్బు పోతే తిరిగి వస్తుందని, ప్రాణం పోతే తిరిగి రాదని అన్నారు. రోజుకు సగటున 18 నుండి 20 మంది మరణించడం విచారకరమని, ఇందులో ఎక్కువగా యువతే ఉండటం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఇటీవల చేవేళ్ల–, మీర్జాగూడ వద్ద జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువతులు మృతి చెందడం తీవ్ర విషాదకరమని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు.

# సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదే

- అవే బియ్యంతో ప్రజాప్రతినిధులకు లంచ్: ఉత్తమ్



తొలి అక్షరం/హైదరాబాద్,మార్చి 30: సన్నబియ్యం పథకం క్రెడిట్ సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఇవాళ్టి(మార్చి 30)తో సన్నబియ్యం పంపిణీ పథకానికి ఏడాది పూర్తయింది. ఈ సందర్భంగా అసెంబ్లీ హాల్ లో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు కలిసి లంచ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్..సన్నబియ్యం ఆలోచన రేవంత్ రెడ్డిదేనన్నారు. రూ. 14560 కోట్లు సన్నబియ్యం కోసం ఖర్చుచేశామని చెప్పారు.ఇపుడు పేదలు కడుపునిండా తింటున్నారని అన్నారు. 86 శాతం మంది జనాలకు సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. ఫుడ్ సెక్యూరిటీ చట్టానికి తెలంగాణలో న్యాయం చేస్తామన్నారు. ఎంత ఖర్చైనా సన్నబియ్యం పథకం కొనసాగిస్తామని తెలిపారు. రైతుల ఖాతాలో ఇప్పటి వరకు రూ. 40 వేల కోట్లు వేశామన్నారు ఉత్తమ్. ధాన్యం డబ్బులు 48 గంటల్లో రైతులకువేస్తున్నామని తెలిపారు.అడిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇస్తున్నామన్నారు.

# బీహార్ శాసనమండలికి నితీశ్ కుమార్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఎన్నిక అనంతరం రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నితీష్ కుమార్ శాసనమండలికి రాజీనామా చేశారు. రాజ్యసభకు ఎన్నికైన 14 రోజుల్లో నితీష్ శాసనసభ సభ్యత్వాన్ని వదులుకున్నారు. అలాగే బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కూడా బీహార్ శాసనమండలికి రాజీనామా చేశారు. ఆయన కూడా మార్చి 16న రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన కూడా శాసనమండలికి రాజీనామా చేశారు. కాగా, 2005లో ఎన్‌డిఎ కూటమి తరపున నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఇక బిజెపికి మద్దతుగా, ఆ తర్వాత ఆ పార్టీని వ్యతిరేకిస్తూ మహాగట్బంధన్ వైపు మద్దుతుగా నిలిచి తన సిఎం పదవిని కాపాడుకున్నారు. 2013, 2017, 2022, 2024లో పార్టీలు మారుతూ సిఎంగా కొనసాగారు. 2025లో అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి రికార్డు స్థాయిలో విజయం సాధించి పదవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు.

# మావోయిస్టు రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్..

తొలి అక్షరం/అమరావతి,మార్చి 30:
మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు చెల్లూరి నారాయణ రావు సహా తొమ్మిది మంది ఎపి డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఎదుట లొంగిపోయారు. వీరి లొంగు బాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నక్సల్స్ రహిత రాష్ట్రంగా మారిందని డిజిపి ప్రకటించారు. లొంగిపో యిన మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధ డంప్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. మావోయిస్టు పార్టీలో అత్యంత కీలక నేత, ఆంధ్రాఒడిశా సరిహద్దు (ఏవోబి) స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి చెల్లూరి నారాయణరావు అలియాస్ సోమన్న పోలీసుల ఎదుట లొంగిపోయారు.

# ప్రధాని మోడీ ఫొటో పెడతాం: సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఈ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తే.. పథకంపై ప్రధాని నరేంద్ర మోడీ ఫొటో పెడతామని సిఎం చెప్పారు. సోమవారం విలేకరులతో ఇష్టాగోష్టిగా సిఎం రేవంత్ మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకం బాగుంది కాబట్టి దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలని తాను ఇదివరకే కేంద్రాన్ని కోరానని తెలిపారు. రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ సన్న బియ్యం పండించాలని రైతులను ప్రోత్సహించేందుకు క్వింటాల్‌కు ఐదు వందల రూపాయలు చెల్లిస్తున్నామని సిఎం అన్నారు. 3 కోట్ల 39 లక్షలు అంటే 86 శాతం తెలంగాణ ప్రజలు సన్న బియ్యం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆయన వివరించారు. భవిష్యత్తులో ఇది 90 శాతం కూడా కావచ్చని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# కేరళలో ఎల్‌డిఎఫ్‌లో బిజెపి కుమ్మక్కు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో రాహుల్ మాట్లాడుతూ, కేరళలో యూడీఎఫ్ ఉండకూడదని బీజేపీ కోరుకుంటోందని, ఎందుకంటే కాంగ్రెస్‌కు మాత్రమే జాతీయ స్థాయిలో బీజేపీని సవాలు చేయగలిగే శక్తి ఉందనే విషయం వాళ్లకు బాగా తెలుసునని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో తాము సైద్ధాంతిక పోరాటం చేస్తున్నామని తెలిపారు. విపక్ష నేతలను సెంట్రల్ ఏజెన్సీలు టా÷–గ్గ÷ట్ చేస్తున్నాయని, కానీ ఎల్డీఎఫ్‌పై మాత్రం ఎలాంటి దర్యాప్తులు ఉండవని రాహుల్ విమర్శించారు. తనపై 36 కేసులు పెట్టారని, 55 గంటల సేపు నిర్వరామంగా ప్రశ్నించారని అన్నారు. కేరళ సీఎం పినరయి విజయన్‌పై మాత్రం ఎలాంటి చర్యలు లేవన్నారు. ప్రధాని మోదీ ఎక్కడికి వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని, కానీ ఇటీవల పాలక్కాడ్ పర్యటనలో శబరిమల అంశాన్ని లేవనెత్తడం మరిచిపోయారని రాహుల్ విమర్శించారు. శబరిమలలోని అయ్యప్ప ఆలయంతో ముడిపడి ఉన్న అంశంపై మాట్లాడకపోవడం ద్వారా బీజేపీ, ఎల్డీఎఫ్ కలిసి పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోందన్నారు. యూడీఎఫ్ అధికారంలోకి వస్తే ఆలయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మావోయిస్టు రహిత ప్రాంతంగా బస్తర్


(మొదటి పేజీ తరువాయి)

మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వెల్లడించారు. బస్తర్‌లో ఆదివాసీలకు ప్రస్తుతం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అభివృద్ధి దిశగా బస్తర్ ప్రాంతం ముందుకెళ్తోందని తెలిపారు.అలాగే మావోయిస్టుల లొంగుబాటుకు నేడు (మంగళవారం) చివరి తేదీ అని, అభివృద్ధి లేదంటూ ఆయుధాలు పట్టుకోవడం సరికాదని అమిత్‌షా హితవు పలికారు. కాంగ్రెస్ హయాంలో విలీన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని, వారి పాలనలోనే గిరిజన ప్రాంతాలు ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. గిరిజనులను 60ఏండ్లపాటు కాంగ్రెస్ విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నిర్వాకం వల్లే దేశంలో మావోయిస్టులు పెరిగారని, 12 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆయన మండిపడ్డారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తమ వల్లే నక్సల్స్ విముక్త భారత్ సాధ్యమవుతోందని తెలిపారు.

# ఇరాన్ దిగిరాకపోతే స్మాష్ చేస్తాం

తొలి అక్షరం/వాషింగ్టన్,మార్చి 30:ఇరాన్ వీలైనంత త్వరగా ఒప్పందం చేసుకుని, హర్మూజ్ జలసంధిని తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. త్వరగా ఒప్పందం కుదుర్చుకోకపోతే.. ఇరాన్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని తుడిచిపెట్టేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. ఈమేరకు ట్రూత్ సోషల్‌లో ఓ పోస్టు పెట్టారు. ‘ఇరాన్‌లో మా సైనిక కార్యకలాపాలను ముగించేందుకు తీవ్రమైన చర్చలు జరుపుతున్నాం. ఇప్పటివరకు గొప్ప పురోగతి లభించింది. కానీ.. ఏ కారణాలతోనైనా త్వరలో ఒప్పందం కుదరకపోతే, హర్మూజ్ జలసంధిని వెంటనే తెరవకపోతే.. ఇరాన్‌లోని విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, చమురు క్షేత్రాలు, ఖర్గ్ ద్వీపాన్ని, అన్ని డీశాలినేషన్ ఎలాంట్లను పేల్చివేసి.. సర్వనాశనం చేస్తాం. 47 ఏళ్ల భయంకర పాలనలో ఇరాన్ చేతిలో హతమైన ఎంతోమంది అమెరికన్ సైనికులు, ఇతరుల పేరిట ప్రతీకారంగా ఈ దాడులు చేపడతాం‘ అని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనలోనూ ఉద్యమకారులకు న్యాయం జరగడం లేదు: విజయశాంతి ఆవేదన



తొలి అక్షరం/హైదరాబాద్ మార్చి 30: ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమంపై శాసనమండలిలో ఎంఎల్‌సి విజయశాంతి తన గళం వినిపించారు. ప్రభుత్వంపై ఉన్న బాధ్యతను గుర్తు చేస్తూ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. సోమవారం ఆమె సభలో మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులు లేకపోతే, ఇవాళ రాష్ట్రంలో ముఖ్యమంత్రులు కానీ, మంత్రులు కానీ ఉండేవారా? అని ప్రశ్నించారు. పదవుల కంటే ముందు వారి త్యాగాలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలతో పాటు వివిధ సందర్భాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం తప్పనిసరిగా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా...

**• ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా ముందుకు సాగుతా..: కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నిర్ణంల**





**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 30:** గ్రామంలో విపరీతమైన దోమలు ఉండడం ద్వారా గ్రామ ప్రజల ఆరోగ్యం బాగుండాలని గ్రామ ప్రజల కోరిక మేరకు గత 15 రోజుల క్రితం దోమల నివారణ నూతన మిషను కొనుగోలు చేసి సోమవారం రోజు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతోదోమల మందు గ్రామంలో ఉన్న ప్రతి వార్డు తిరుగుతూ గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి దోమల మందు పిచికారి చేయించడం జరిగినది. మంచి కార్యక్రమం చేస్తున్న గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి మరియు వారి పాలకవర్గానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ వార్డ్ మెంబర్లు చిన్నపాక రమేష్ పెరుమాండ్ల నవీన్ ముత్యాల కిషన్ శా నగౌండ .మల్లికార్జున్ నాగటి ఉపేందర్ బోయిన ఐలమ్మ నోముల ఉమారాణి కట్ట తనుశ్రీ శానకొండ. రవళి తదితరులు పాల్గొన్నారు పాలకవర్గానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

# తెలంగాణ ఉద్యమకారులు ముందస్తు అరెస్ట్



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 30:** రామన్నపేట మండల వ్యాప్తంగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులను రామన్నపేట పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేయడం జరిగినది ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ముట్టడికి తెలంగాణ ఉద్యమకారులు పిలుపునివ్వగా ముందస్తుగా వారిని అరెస్టు చేయడం జరిగినదిఅనంతరం తెలంగాణ ఉద్యమకారులు వారి యొక్క ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారుతెలంగాణ ఉద్యమకారుల ప్రధానమైన డిమాండ్రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసి నిజమైన ఉద్యమకారుల గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలి ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాల స్థలం 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరులైన కుటుంబాలను ఆదుకోవాలి తెలంగాణ ఉద్యమకారులకు 10 లక్షల రూపాయల మెడికల్ సౌకర్యం కల్పించాలిఉద్యమకారుల ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల రూపాయలతో ఉద్యమకారుల ఆదుకోవాలి. ఉద్యమకారులపై ఉన్న కేసులను అన్ని ఎత్తివేయాలితెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలినోముల శంకర్ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండలాధ్యక్షులుషేక్ చాంద్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులుఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్యఉద్యమ నాయకులు ఎండి ఇమామ్ బోగారం మాజీ ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ బి ఎస్పీ చేతుల మీదుగా సేఫ్టీ మేనేజర్ మమ్మద్ షాహెదుల్లా ప్రశంసా పత్రం అందజేత




**తొలిఅక్షరం/మాడుగులపల్లి/మార్చి 30:** మాడుగులపల్లి స్థానిక టోల్ ప్లాజా లో సేఫ్టీ మేనేజర్ గా పని చేస్తున్న మమ్మద్ షాహెదుల్లా ను సోమవారం నల్లగొండలో జరిగిన ఒక కార్యక్రమ భాగంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అధికారులు మాట్లాడుతూ నార్కట్‌పల్లి-అద్దంకి-మేడరమెట్ల ఎక్స్‌ప్రెస్‌వే (NAMEP2) ఎక్స్‌ప్రెస్‌వేలో తక్షణ స్పందన, నాణ్యమైన పనితీరు మరియు అంకితభావంతో ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో మమ్మద్ షాహెదుల్లా కీలక పాత్ర పోషించారు. రహదారి భద్రత విషయంలో ఇలాంటి నిబద్ధత అందరికీ ఆదర్శమని కొనియాడారు. రోడ్డు ప్రమాదాలు నివారణలో, వాహదారులకు భద్రతపై అవగాహన కల్పించడంలో మరియు అత్యవసర సమయంలో వేగంగా స్పందించి ప్రాణాలు కాపాడుము ఆయన చూపిన ప్రతిమను గుర్తించి అధికారులు ఈ అవార్డు అందజేశారు. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని నిరంతరం ప్రజల బాధ్యత కోసం కృషి చేస్తానని తెలిపారు.

# పెంజర్లలో లైబ్రరీకి నిధులు మంజూరు చేయండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య సిఫార్సుతో గ్రేడ్ వన్ అధికారి ప్రతాప్ గారికి వినతి పత్రం అందజేసిన సర్పంచుల సంఘం కొత్తూరు మండల అధ్యక్షులు పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఎమ్మెల్యే కె.శంకరయ్య చర్యలు చేపట్టారు రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని స్థానిక సర్పంచి ఎర్రోళ్ల జగన్ ద్వారా అధికారులకు అధికారికంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య లేఖ పంపారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డికి పంపిన లేఖలో గ్రామీణ ప్రాంతాల్లో సంస్కృతిని పెంపొందించడంలో లైబ్రరీలు ముఖ్యపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ విద్యార్థులు యువతకు జ్ఞాన వనరులు అందుబాటులోకి రావడానికి ఈ లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పెంజర్ల గ్రామంలో లైబ్రరీ నిర్మాణానికి తగిన భూమి ఇప్పటికే అందుబాటులో ఉందని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును త్వరితగతిన అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ లైబ్రరీ నిర్మాణానికి సుమారు రూ.30 లక్షల నిధులు అవసరమని వాటిని తక్షణమే మంజూరు చేయాలని కోరారు.

# రామన్నపేట నియోజవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో పల్లివాడ , ఎల్లంకి, సర్నేనిగూడెం సర్పంచులకు సన్మానం..

**రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్...**







**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 30:** రామన్నపేట నియోజవర్గ సాధనే లక్ష్యంగా పనిచేస్తున్న రామన్నపేట నియోజక సాధన సమితి ఆధ్వర్యంలో అందరి సహకారం ఉండాలని ఆలోచనతో ఈ మధ్యనే ఎన్నికైన సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగానే పల్లివాడ సర్పంచ్ కంభంపాటి. శ్రీనివాస్ గౌడ్ కి ,ఎల్లంకి సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ కి, సర్నేనిగూడెం సర్పంచ్ గంగాదేవి స్వామి కి సన్మానం చేయడం జరిగింది... రామన్నపేట నియోజకవర్గాన్ని సాధించుకుందామని సర్పంచ్ లతో జరిగిన చర్చలో వారు సానుకూలంగా స్పందించి ఎలాగైనా రామన్నపేటని నియోజకవర్గంగా చూడాలని మాకు ఉందని మేము కూడా అందులో భాగస్వాములమై సహకరిస్తామని చెప్పారని రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్ గౌడ్ అన్నారు.. సన్మాన కార్యక్రమాలలో పోష బోయిన మల్లేశం, నియోజకవర్గ సాధన సమితి కార్యదర్శి గడ్డం యాదగిరి , ఏండి. ఫజల్, నకరెకంటి అశోక్, బోయిన ఆనంద్, పెండెం రవీందర్, పోచ బోయిన మల్లేష్, దండుగుల రాములు, వనం చంద్రమౌళి, శ్రీ రామోజీ నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు..

# రైతులు ధాన్యం ఆరబెట్టుకోవడానికి ప్రభుత్వ భూములు కేటాయించాలి.....



**తొలి అక్షరం/రామన్నపేట మార్చి 30:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని చాలా గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఉన్నాయి, కానీ ఇతరుల కబ్జాలో ఉన్నాయి. గ్రామాల్లోని రైతులు తాము పండించిన పంటను కోసి ఆరబెట్టుకోవడానికి స్థలాలు లేక ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ. 2,360/- ఉన్నప్పటికీ, అకాల వర్షాలకు భయపడి అతి తక్కువ ధరలకు దళారులకు క్వింటాలుకు రూ. 1,700/-, 1,800/-లకే అమ్ముకోవాల్సిన పరిస్థితి. యాసంగి (రబీ) సీజను వరిచేలు కోతకు సిద్ధం అయ్యాయి, అనుకోకుండా అకాల వర్షాలకు వరిపంటలు అడ్డంపడి నేలపాలు అవుతున్నాయి, ఇప్పటి పరిస్థితులు చూడలేక వరిపంట కోసి దళారులకు తక్కువ ధరకే అమ్ముకుంటున్నారు. పంటలు కోతకు సిద్ధం అయ్యే సమయానికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేయకపోవడం శోచనీయం అని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై అప్పటి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కూడా సానుకూలంగా స్పందించి, ఈ దిశగా ప్రయత్నం చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఊర్లో ఉన్న ప్రభుత్వ భూములను రైతులకు వారి ధాన్యం ఆరబెట్టుకోవడానికి ఎప్పటికీ ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని, మండల తహసిల్దార్, ఇతర సంబంధిత అధికారులకు ప్రభుత్వ భూములను వెలికి తీసేలా ఆదేశాలిచ్చి, శ్రద్ధ చూపాలని, ఏదో ఒక శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని, ఇది రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని రైతులు కోరుతున్నారు. కొన్ని గ్రామాల్లోని ప్రజలు ఎక్కడ తమ భూములకు వడ్లు ఆరబెట్టుకోవడానికి రైతులకు ఇస్తే తమ భూములు సాగు చేస్తలేరని ఎక్కడ రైతుబంధు లాంటివి ఇవ్వకపోవడం వల్ల రైతులకు వారి ధాన్యం ఆరబెట్టుకోవడానికి తమ భూములు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. గతంలో ఇలా రైతులకు తమ భూములు ఇచ్చిన వాళ్ళకు రైతుబంధు ఇవ్వకపోవడం వల్ల ప్రజలు ధాన్యం ఆరబెట్టుకోవడానికి రైతులకు తమ భూములు ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఆ రైతుబంధు పైసలు తాము ఇస్తామని రైతులు అన్నా కూడా గ్రామప్రజలు ఇవ్వడం లేదు. ముందుగా ప్రతీ గ్రామంలో ఎంత ప్రభుత్వ భూములు ఉన్నాయో లెక్క తీసి, వాటిని ధాన్యం ఆరబెట్టుకోవడానికి రైతులకు ఉపయోగపడేలా ఏర్పాట్లు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్యను కలిసిన మాచనపల్లి గ్రామస్తులు

**తొలి అక్షరం/మాడుగులపల్లి/మార్చి 30:** మాడుగులపల్లి మండల పరిధిలోని మాచనపల్లి గ్రామ అంబేద్కర్ కాలనీవాసులు సోమవారం నల్లగొండలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మాపురం మాజీ సర్పంచ్ చింతరెడ్డి సైదిరెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాలనీలోని పలు సమస్యలను మల్లయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా రైతులకు సాగునీరు అందించే కాలువ వెంబడి సీసీ రోడ్డు నిర్మించాలని, అలాగే గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామస్తుల విన్నపంపై టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, అతి తక్కువ కాలంలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ సమస్యలపై తక్షణమే స్పందించిన నేతలకు అంబేద్కర్ కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండేటి నర్సయ్య, సైదయ్య, దర్శనం నాగయ్య, యాదయ్య, సతీష్, సైదులు, దర్శనం శ్రీను, ఇసాక్, నరేష్, శ్రీనయ్య, మహేందర్, పల్లయ్య, సింగపంగా సైదులు, మహేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.



## నేడు కుక్కడం, చింతలగూడెంలో పశు వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తొలి అక్షరం/మాడ్గులపల్లి/మార్చి 30:** మాడుగులపల్లి మండల పశువైద్యశాల ఆధ్వర్యంలో నేడు కుక్కడం మరియు చింతలగూడెం గ్రామాల్లో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఆర్. వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 7:30 గంటల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లోని గేదెలు, ఆవులు, ఎద్దులు మరియు దూడలకు ఈ టీకాలు వేయడం జరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీకాలు వేసే సమయంలో పశువుల వివరాలను, రైతు వివరాలను 'భారత్ పశుధన్' యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని, కావున రైతులు తమ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ సిద్ధంగా ఉంచుకొని సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యాప్‌లో వివరాల నమోదు సమయంలో వచ్చే ఓటిపి (న్యూ)లను సిబ్బందికి తెలిపి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పడమటి గూడెం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా!

**- సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్**



**తొలిఅక్షరం/నర్సింహులపేట, మార్చి 30 :** మండలంలోని పడమటి గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడతా నన్నారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీ రు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పడమటి గూడెం గ్రామాన్నిఆదర్శ గ్రామంగా నిలిపే దిశగా కృషి చేస్తానని సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్ తెలిపారు.

# చింతకుంట, ముష్టిపల్లి, జాకారం తండాలలో యథేచ్ఛగా ఇసుక దందా

**- ఇసుక మాఫియా దందా అరికట్టాలి**

**- అరికట్టాలని తహశీల్దార్‌కు వినతి**



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** మండల పరిధిలోని చింతకుంట తండా, ముష్టిపల్లి తండా మరియు జాకారం తండాల పరిసరాల్లో గత కొంతకాలంగా అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా రాత్రిపూట ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని, దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విచ్చలవిడి ఇసుక తోడకం వల్ల వాగుల ఉనికి దెబ్బతింటోందని, భారీ వాహనాల వల్ల రోడ్లు ధ్వంసమవుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

**- మృతుడిని గుర్తిస్తే షాద్ నగర్ పోలీస్ స్టేషన్ని సంప్రదించండి: షాద్ నగర్ ఎస్సై సుశీల..**

**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చటాన్ పల్లి శివారులో చోటు చేసుకుంది. మృతదేహాని షాద్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు షాద్ నగర్ ఎస్సై సుశీల తెలిపారు. మృతుడు తెలుపు రంగు షర్టు ధరించి ఉన్నాడు. మృతుడిని ఎవరైనా గుర్తు పడితే షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో తెలపాలని వారు సూచించారు.



## భక్తి శ్రద్ధల మధ్య శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

### - భక్తులతో కలిసి పాల్గొన్న అంజయ్య యాదవ్





**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భక్తులతో కలిసి భక్తి భావంతో తిలకించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ, వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన అంజయ్య యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి కూర్చొని కల్యాణ మహోత్సవాన్ని వీక్షిస్తూ, స్వామివారి దివ్య కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తి, నమ్మకం మన జీవన విధానాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు.మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, గోపాల్, ఎస్పీ శివ మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, కానుగు అనంతయ్య, రవి యాదవ్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఆశ వర్కర్లు రాస్తారోకో...

### - ఉమ్మడి మండల అధ్యక్షురాలు జ్యోతి. సైదమ్మ




**తొలి అక్షరం/ దంతాలపల్లి మార్చి 30 :**మండల కేంద్రంలోని నల్లబ్యాడ్జీలు ధరించి హైవే రోడ్డుపై రాస్తారోకో చేశారు ఆశ వర్కర్లపై పనిభారం తగ్గించి, కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని,పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి మండల అధ్యక్షురాలు జ్యోతి సైదమ్మ డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు గుణగంటి మోహన్ ఆధ్వర్యంలో స్థానిక దంతాలపల్లి అంబేద్కర్ సెంటర్లో సోమవారం రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఐదు లక్షలు చెల్లించాలని, కరువులైన ఆశ వర్కర్లను ఏఎన్ఎంలుగా, జీఎన్ఎంలుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశా వర్కర్లకు ఫిక్స్ డ్ వేతనం కేటాయించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహుల పేట మండల అధ్యక్షురాలు గంధసిరి జ్యోతి దంతాలపల్లి అధ్యక్షురాలు సైదమ్మ సిఐటియు నాయకులు గుణగంటి మోహన్ఆశా వర్కర్లు వెంకటలక్ష్మి స్వరూప సరస్వతి శ్రీలత వెన్నెల ఉమా తదితరులు పాల్గొన్నారు

## పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎలికట్ట సర్పంచ్ నవకీరాణి బుడ్డ నరసింహ

- 3 ఇందిరమ్మ ఇళ్ల పనులకు శంకుస్థాపన
- పూర్తయిన ఇంటికి గృహప్రవేశం




**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** ఎలికట్ట గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఊపందుకున్నాయి. 99 ప్రజాపాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ నవకీరాణి బుడ్డ నరసింహ ఆధ్వర్యంలో పలు సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో భాగంగా గుండాల జంగమ్మ, ఆర్ల స్వరూప, హబీభా కుటుంబాలకు కొత్త ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామంలోని అండర్ డ్రైనేజ్ మరియు మంచినీటి ట్యాంకు పనులకు ఇనాగ్యులేషన్ చేయడం జరిగింది.అలాగే ఇప్పటికే పూర్తయిన మరో ఇందిరమ్మ గోనేల బోనేష్ ఇంటికి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ తమకు గూడు కల్పించిన ప్రభుత్వానికి, గ్రామ సర్పంచ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ నవకీరాణి బుడ్డ నరసింహ మాట్లాడుతూ...నిరుపేదలకు సొంతిల్లు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ అభినవ్, వార్డు సభ్యులు పి. సురేష్, లింగం, జి. శ్రీను, పి. కల్లమ్మ, అరుణమ్మ, రాము, జి. ప్రమీలతో పాటు కాలనీవాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో 'వివేక' గర్జన.. బాచుపల్లి ఫ్లైఓవర్‌కు సర్కార్ మోక్షం!

- మే 1న అట్టహాసంగా ప్రారంభం నిలదీసి నియోజకవర్గ కల సాకారం చేసిన ఎమ్మెల్యే
- శాసనసభ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్.
- మే 1న ప్రారంభం ఎట్టకేలకు దిగివచ్చిన అధికార యంత్రాంగం.
- ప్రజల కోసం నిలబడే సిసలైన నాయకుడు మన ఎమ్మెల్యే: మాజీ కార్పొరేటర్ ధనరాజ్ యాదవ్.





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మార్చి 30:** కుతుబుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక మైలురాయి ఆవిష్కృతం కాబోతోంది. బాచుపల్లి ప్రాంత వాసుల దశాబ్దాల ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, బాచుపల్లి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, అభివృద్ధి ప్రదాత కేటీఆర్ చేతుల మీదుగా 2022 జనవరి 25న శంకుస్థాపన నోచుకున్న ఈ ప్రాజెక్టు, ఇటీవల పనుల జాప్యంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. అయితే, ప్రజా సమస్యలపై రాజీపడని బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అసెంబ్లీ సాక్షిగా ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. బాచుపల్లి ప్రజల ఇబ్బందులను, ప్రాజెక్టు ఆవశ్యకతను కళ్లకు కట్టినట్లు వివరించడంతో, ప్రభుత్వం దిగివచ్చి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి మే 1న ప్రారంభోత్సవం చేస్తామని అసెంబ్లీ వేదికగా ప్రకటించింది.**ప్రజా పక్షపాతి మన ఎమ్మెల్యే – ధనరాజ్ యాదవ్:** ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, నిజాంపేట్ శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ ధనరాజ్ యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నాయకత్వాన్ని ఆయన మాట్లాడుతూ.. "ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి, అసెంబ్లీలో సింహ గర్జనలా గళమెత్తే సత్తా ఉన్న ఏకైక నాయకుడు మన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్. ప్రతిపక్షంలో ఉన్నా సరే, పాలకుల కళ్లు తెరిపించి నియోజకవర్గ అభివృద్ధి పనులను ఎలా సాధించుకోవాలో ఆయన మరోసారి నిరూపించారు. బాచుపల్లి ఫ్లైఓవర్ ఆలస్యం అవుతుంటే ఊరుకోకుండా, సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించి, మే 1న ప్రారంభించేలా హామీ పొందడం ఆయన పట్టుదలకు నిదర్శనం," అని కొనియాడారు.**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్:** "గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కేటీఆర్ నాయకత్వంలో వేసిన పునాదులు నేడు సాకారమవుతున్నాయి. ఎమ్మెల్యే వివేకానంద్ నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అధికారులను సమన్వయం చేయడం వల్లే ఈ అద్భుత కట్టడం పూర్తయింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బాచుపల్లి, నిజాంపేట్, మల్లాంపేట్ పరిసర ప్రాంతాల్లో రవాణా ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు మన ఎమ్మెల్యే," అంటూ ధనరాజ్ యాదవ్ ఉద్వేగంగా పేర్కొన్నారు.మే 1న జరగబోయే ఈ ఘన ప్రారంభోత్సవంతో కుతుబుల్లాపూర్ నియోజకవర్గంలో మరో అభివృద్ధి పర్వం ఆవిష్కృతం కానుంది.

## షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాస్టర్ చించొడ్ దేవదాసు ఎన్నిక



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పాస్టర్ దేవదాసు ఎన్నికయ్యారు సోమవారం నాడు షాద్ నగర్ పట్టణంలోని సూర్య కాలనీలో గల మరనాత విశ్వాస ప్రార్ధన మందిరంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలు మాజీ అధ్యక్షులు పాస్టర్ స్వామి దాస్ ఆధ్వర్యంలో పాస్టర్ అభిషేక్ అబ్రహం పాస్టర్ దేవదాసు నామినేషన్లు దాఖలు చేయగా, పాస్టర్ అభిషేక్ పై దేవదాసు గెలుపొందారు. గెలుపొందిన అభ్యర్థి పాస్టర్ దేవదాసు ను ఎన్నికల అధికారులుగా ఉన్న పాస్టర్ డేవిడ్, పాస్టర్ జేసాన్ అధ్యక్షుడిగా ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన పాస్టర్ దేవదాసు మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు క్రైస్తవుల సమస్యలపై నిరంతరం పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు ఎవరికీ ఎలాంటి సమస్యలు వచ్చినా నేను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వివరించారు.ఫాదర్ ఆఫ్ ఎస్పిపి డబ్ల్యూఏ బిషప్ జోసఫ్ అంజన్న, గౌరవ అధ్యక్షులు పాస్టర్ సామెల్, పాస్టర్ డేవిడ్, పాస్టర్ పీటర్, పాస్టర్ సిహెచ్ కృష్ణపాల్, పాస్టర్ జోసఫ్ ఫ్రాంక్లిన్, పాస్టర్ వై ఆశీర్వాదం, పాస్టర్ వై మురళి, పాస్టర్ పి యాకోబు, పాస్టర్ పి మాణిక్యం, పాస్టర్ ఆర్ సి దేవదాసు, పాస్టర్ డిఎం పాల్, పాస్టర్ తలారి జోసఫ్, పాస్టర్ ఎలీషా, పాస్టర్ రవి, పాస్టర్ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## నర్సప్పగూడలో అండర్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

- నాణ్యత ప్రమాణాలతో వినియోగంలోకి తీసుకువస్తాం: సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్ వెల్లడి



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ నిధులతో ఒకటో వార్డులో జంగిలి పెంటయ్య ఇంటి నుంచి మంగలి శంకరయ్య ఇంటి వరకు ఈ పనులను ప్రారంభించారు.సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ అప్పల సిద్ధయ్య, వార్డ్ సభ్యులు కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామంలోని మొదటి వార్డులో అండర్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కొండాన్నగూడ సత్యం, మెండె కృష్ణ, నిరటి మహేందర్, కొంగర శేఖర్, నీరటి రాఘవేందర్, కొంగర సంధ్య, జెగ్గా పద్మమ్మ, జంగిలి రక్షిత, ఎతినే కల్పనతో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కేపీ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రాంరెడ్డిల అరెస్టు..

- అసెంబ్లీ ముట్టడి కోసం షాద్ నగర్ పోలీసుల ముందస్తు చర్యలు..
- ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరేందుకు జైలుకెళ్ళడానికైనా సిద్ధమే..
- స్వరాష్ట్రంలో అరెస్టులు సిగ్గు చేటు..



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ఈనెల 30న అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల పిలుపుకు ప్రభుత్వం స్పందించి ముందస్తు చర్యలను చేపట్టింది. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పోలీసులు తెలంగాణ ఉద్యమకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి పి వెంకటరామ్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎండి ఖాజాపాషా (కేపి)లను ముందస్తు అరెస్టులు చేశారు. వారి ఇళ్ల వద్ద నుండి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం స్థానిక పోలీసులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విఫలం చేసేందుకు పలువుని అరెస్టు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,కాంగ్రెస్ నాయకుడు పి. వెంకట్రాంరెడ్డి, జర్నలిస్ట్ కేపీలు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించింఛాయనీ, అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు, హెల్త్ కార్డులు, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల గౌరవ పెన్షన్ అందజేస్తామని, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు దక్కడానికి తాము జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమకారులకు భయపడి అరెస్టులకు పాల్పడడం హాస్యాస్పదమని అన్నారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో సీఎంఈ,సిపిడి సదస్సు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిఎంఈ ప్రోగ్రాం విజయవంతమైంది.ఒయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ వరంగల్ బ్రాంచ్ స్పాన్సర్ చేసిన ఈ కార్యక్రమంలో ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ రీజినల్ మెడికల్ హెడ్ డాక్టర్ జలగం కావ్య రావు మాట్లాడుతూ... గత 16 సంవత్సరాలుగా భారతదేశంలో వివిధ ఇన్ఫెర్టిలిటీ కారణాలు ఏవైతే ఉన్నాయో వాటన్నిటికీ సంబంధించి పిల్లలు కావడానికి చాలా పరిష్కారాలను ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ పరిష్కారం చూపిస్తుందన్నారు వరంగల్ లో ఓయాసిస్ బ్రాంచ్ స్థాపించి గత తొమ్మిది సంవత్సరాలుగా సేవలందిస్తుందని,ఈ సెంటర్లో ముఖ్యంగా ప్రజలందరిలో అవగాహన కల్పిస్తూ వారికి సరియైన సూచనలతో చికిత్స అందిస్తామని తెలిపారు.ఈరోజు కాకతీయ మెడికల్ కాలేజ్ లో నిర్వహించిన సీఎంఈ ప్రోగ్రాం లో ముఖ్యంగా డాక్టర్ లందరికీ కూడా భారతదేశంలో ఇన్ ఫెర్టిలిటీ ఎందుకు పెరుగుతుంది పెరుగుదలకు కారణాలు ఏమిటి వాటిని ఎలా అరికట్టాలి అనే విషయాల పై సహచర డాక్టర్లతో వివిధ డిపార్ట్మెంట్స్ చెందిన డాక్టర్ల అందరితో చర్చించడం జరిగిందని తెలిపారు.చాలామంది ఇన్ఫెర్టిలిటీ అంటే ఆడవారి సమస్య అనుకుంటారని కానీ మగవారిలో కూడా సమస్య ఎక్కువగా ఉంటుందని పట్టణాలకి వెళ్లాల్సిన అవసరం లేకుండా మనకు ఇప్పుడు అన్ని అధునాతనమైన ఫెర్టిలిటీ చికిత్సలు వరంగల్ ఓయాసిస్ తో పాటు చాలా ఫెర్టిలిటీ సెంటర్ల లలో లభిస్తుందన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ కావ్య పిల్లలు లేరని ఏ ఒక్కరు బాధపడాల్సిన అవసరం లేదని నేరుగా వచ్చి సంప్రదించినట్లయితే వారిలో ఉన్న సమస్య ఏమిటి అని వివరంగా చెప్పి దానికి తగ్గట్టుగా సరియైన ట్రీట్మెంట్ అందిస్తూ వీలైనంతవరకు ఆర్థికంగా కూడా సహాయం చేస్తామని తెలిపారు.కాబట్టి హనుమకొండ అంబేద్కర్ సర్కిల్లో ఉన్నటువంటి ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్లో సంప్రదించినట్లయితే డాక్టర్ జలగం కావ్య తో పాటు టీం సభ్యులందరూ కూడా ఎప్పుడు అందుబాటులో ఉండి చికిత్స అందిస్తామని తెలిపారు. కాకతీయ మెడికల్ కాలేజ్ ఆడిటోరియంలో నిర్వహించిన సీఎంఈ లో 200 మందికి పైగా డాక్టర్లు పాలుపంచుకోవడం మంచి పరిణామం అని ఇలాంటి సదస్సులు భవిష్యత్తులో కూడా చాలా జరుగుతాయని ప్రతి సదస్సులో ఒయాసిస్ కి భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఫెర్టిలిటీ కి సంబంధించిన చికిత్స ఒక్క గైనకాలజీ డాక్టర్లకే తెలియడం కాకుండా ప్రతి డాక్టర్ కి కూడా ప్రాబ్లమ్స్ ఎలా ఉంటాయి అనేది తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు.అంతేకాకుండా సర్వైకల్ క్యాన్సర్ అనేది దేశంలో ఇప్పుడున్న పెద్ద సమస్య అన్నారు.మొదటి అయిదు క్యాన్సర్ లలో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ఒకటి అని దీనికి ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం వాక్సినేషన్ అని తెలిపారు 14 సంవత్సరాలు దాటిన అమ్మాయిలు అందరికీ కూడా ప్రభుత్వం పి హెచ్ సీ లలో ఉచితంగా హెచ్ పి వి వ్యాక్సిన్ ను ప్రతి బుధవారం అందజేస్తున్నారని తెలిపారు.అంతేకాకుండా క్లినిక్లలో కూడా గైనకాలజిస్టుల దగ్గర హెచ్ పి వి వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని దీనిని తీసుకోవడం వలన మనం క్యాన్సర్ ను నివారించవచ్చు అని తెలిపారు. కాబట్టి 14 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు వయసు కలిగిన మహిళలందరూ వ్యాక్సినేషన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ ను అరికట్టవచ్చు అన్నారు.క్యాన్సర్ ను నివారించడం అనేది మన అందరి కర్తవ్యం గా భావించాలని ఈ సందర్భంగా తెలిపారు.ఫెర్టిలిటీ కి గర్భాశయ క్యాన్సర్ కి సంబంధం లేదని తెలుపుతూ ట్రీట్మెంట్ కి వచ్చిన ప్రతి ఒక్కరికి మొదట క్యాన్సర్ ఉందా లేదా అని ముందే నిర్ధారించుకుని చికిత్స ప్రారంభిస్తామన్నారు.ఈ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కి ఓయాసిస్ ఫెర్టిలిటీ సెంటర్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు డాక్టర్ మన్మోహన్ రాజు,జనరల్ సెక్రెటరీ డాక్టర్ సతీష్ కుమార్ శంకేసి, ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ వి నరేష్ కుమార్,ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ పి ప్రవీణ్ కుమార్,డాక్టర్ రజిని,డాక్టర్ కాత్య,డాక్టర్ రమ్య రాణి,డాక్టర్ కావ్య రావు,డాక్టర్ శ్రీ లక్ష్మి,డాక్టర్ కూరపాటి రాధిక,డాక్టర్ స్వప్న,డాక్టర్ సంధ్య రాణి రెడ్డి లు పాల్గొన్నారు







## పదవి విరమణ అభినందన సభలో పాల్గొన్న గిరాయ గుట్ట తండా సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** ఫరూఖ్ నగర్ మండలం గిరాయ గుట్ట తండా గ్రామ పంచాయతీ గ్రామ పాలక వర్గం ఈ రోజు కొందుర్గ్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో తమ బాల్య గురువు అయిన శ్రీ కొడవత్ దశరథ్ సార్ గారి పదవి విరమణ అభినందన సభ లో పాల్గొన్నారు ఎంతో ఘనంగా నిర్వహించిన తన బాల్య దశలో విద్యా బుద్దులు నేర్పిన గురువుకు పదవి విరమణ చాలా బాధాకరమైన విషయం మరో వైపు తమ గురువు విశ్రాంతి తీసుకునే వయస్సు కాబట్టి ఇది సంతోష కరమైనదే అని అలాగే మొదట తాను చదివిన పాఠశాలలోనే మొదటి అపాయింట్ మెంట్ తీసుకుని తాను చదివిన ఉన్నత పాఠశాలలో నే చివరి పదవి విరమణ పొందడం జరిగిందని చెప్పుకోవడం జరిగినది . ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి హరి నాయక్, మాజీ సర్పంచ్ రాములు ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు రాణి పాండు, రాజు, సరిత కిషన్ సీనియర్ నాయకులు శ్రీను, బాల్ రామ్, శంకర్, వెంకట్, తావుర్యా, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు తహసిల్దారుగా బ్రహ్మేశ్వరరావు



**తొలి అక్షరం/కల్లూరు, మార్చి 30:** కల్లూరు మండల తహసిల్దార్ గా కె బ్రహ్మేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం కల్లూరు లో తాసిల్దారుగా పనిచేస్తున్న సాంబశివుడు గత ఆరు నెలల క్రితం బదిలీ కోరగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన బదిలీలలో భాగంగా ఖమ్మం జిల్లాకు మార్పు చేశారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందిస్తూ, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కట్టుబడి ఉంటానన్నారు. అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రేటర్ వరంగల్ నాయకులు అందరూ ఐక్యంగా పనిచేయాలి

**• రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ హాజరయ్యారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ...పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడం అత్యవసరమని, ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను గుర్తించి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను సమన్వయంతో,క్రమబద్ధంగా నిర్వహిస్తూ ప్రతి స్థాయిలో బలమైన నిర్మాణం తీసుకురావాలని దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ...గ్రేటర్ వరంగల్ నాయకులు అందరూ ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పుట్టుకకు కారణమైన బీసీలపై జరుగుతున్న అన్యాయాలను ప్రజల్లో బలంగా తీసుకెళ్లాలని అన్నారు. ప్రస్తుతం పార్టీకి అత్యంత శక్తివంతమైన ఆయుధం సోషల్ మీడియా అని పేర్కొంటూ, దాన్ని సమర్థవంతంగా ఉపయోగించి ప్రజల్లోకి మరింత వేగంగా చేరుకోవాలని సూచించారు.అలాగే, కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు వచ్చినా పార్టీ రాష్ట్ర నాయకత్వం మల్లన్న నేతృత్వంలో ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే గ్రేటర్ వరంగల్ ఎన్నికలకు పార్టీ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని,ఇక నుంచి ప్రతి రోజు ప్రజల్లోనూ,సోషల్ మీడియాలోనూ నిరంతరం యాక్టివ్‌గా ఉండాలని దిశానిర్దేశం చేశారు.బీసీలు ఎందుకు ఏండ్ల తరబడి అభివృద్ధికి నోచుకోలేదని,నిజాం కాలం భూములు లక్షల ఎకరాలు కొందరి చేతుల్లోకి ఎలా వెళ్లాయన్న అంశాలపై కూడా ఈ వేదికగా ఘాటుగా స్పందించారు.ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,కార్యదర్శి పుట్ట రాజు,మహిళా అధ్యక్షురాలు లక్ష్మి,వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ,సోషల్ మీడియా సౌత్ తెలంగాణ అధ్యక్షులు మార్త శ్రీనివాస్,రమణ పోలు రాజు,రమేష్,గ్రేటర్ వరంగల్ పరిధిలోని ముఖ్య నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇకనైనా ప్రభుత్వం మాపై మొండివైఖరి వీడనాడాలి.

**న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి**

**విద్య అర్హత ఆధారంగా అర్టిజన్ ఉద్యోగులుగా కన్వర్షన్ చేయాలి**

**ఆర్టిజన్ ఏపీఎస్ ఈబి సర్వీస్ రూల్స్ అమలయ్యేలా చూడాలి**

**జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలి**

**సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రం చేస్తాం**

**ఏప్రిల్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతాం**

**టీవీఏఈ జేఏసి రాష్ట్ర నాయకులు కావలి వెంకటేష్ హెచ్చరిక**






**తొలి అక్షరం/షాద్ నగర్, మార్చి 30:** షాద్‌నగర్ డివిజన్ కార్యాలయం ఎదుట విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. డివిజన్ జేఏసీ చైర్మన్ కే. ఆంజనేయులు, కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీవీఏఈ జేఏసీ రాష్ట్ర నాయకులు కావలి వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్టిజన్ కార్మికులపై ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. విద్యుత్ ఉద్యోగులతో సమానంగా ఆర్టిజన్లకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు ఏపీఎస్సిబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని కోరారు.అన్మ్యాన్డ్, సొసైటీ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలన్నారు. పీస్ రేట్ కార్మికులు, ప్రైవేట్ కలెక్షన్ ఏజెంట్లు, మీటర్ రీడర్లు, ఎస్పీఎం కార్మికులు, హమాలీలకు జీవో నం.11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2026 పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు.ఆర్టిజన్లు, అన్మ్యాన్డ్ వర్కర్లు, స్పాట్ బిల్లర్లు, ఎస్పీఎం వర్కర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.సమస్యలను పరిష్కరించకపోతే ఏప్రిల్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపడతామని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ నాయకులు హెచ్చరించారు. న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చకపోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శేఖర్, యాదగిరి , రఘుపతి జేఏసీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే రైతు సదస్సును జయప్రదం చేయండి

**• తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్**



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశం బెంబిరి రామారావు అధ్యక్షతన జరిగినది.నేడు (మార్చి 31న) వరంగల్ నగరంలో రైతు భవనంలో రాష్ట్ర సదస్సు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతుంది.ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు పూర్తిస్థాయిలో పంటను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. ఈరోజు వరకు రాష్ట్రంలో అక్కడక్కడ మాత్రమే ప్రభుత్వం మొక్కజొన్నలు కొనుగోలు సెంటర్లను ప్రారంభం చేస్తున్నామని బాహాటంగా ప్రచారం చేస్తూ ఉన్నారు కానీ పూర్తిస్థాయిలో సెంటర్లను ప్రారంభించకుండా జాప్యం చేస్తున్నారు కొందరు రైతులు ఇప్పటికే ప్రైవేటు వ్యాపారస్తులకు పంటను తెగ నమ్ముకోవడం జరుగుతుంది. దీనివల్ల క్వింటాళ్ల ఒకింటికి 400 నుంచి 500 రూపాయలు రైతులు ఇప్పటికే ఎకరానికి సుమారుగా 20వేల రూపాయల నష్టపోవడం జరుగుతుంది. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వాలు చొరవ చూపెట్టి కొనుగోలు సెంటర్లను పెంచాలి ఎలాంటి షరతులు లేకుండా మొక్కజొన్నలను కొనుగోలు చేస్తూ రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ నేడు (మార్చి 31న )జరిగే తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సదస్సు వరంగల్ నగరం అబ్బని కుంట రైతు భవనంలో నిర్వహించే ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రిటైర్ జడ్జి చంద్రకుమార్,ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ఇంకా మేధావులు హాజరవుతున్నారు.కావున రైతంగం పెద్ద ఎత్తున ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రైతాంగాన్ని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం కమిటీ తరఫున ఈ సదస్సుకు రైతులు,కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శ ఓదెల రాజయ్య రైతాంగాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోకిడే పీరయ్య గ్రామ రైతులు యాదగిరి నర్సింగరావు ఎండి బషీర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తి మృతి కేసు నమోదు చేసిన పోలీసులు



**తొలి అక్షరం/సత్తుపల్లి, మార్చి 30 :** సత్తుపల్లి మండలంలోని సింగరేణి క్వార్టర్స్ పరిధిలోని జామాయిల్ తోటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందనీ సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యక్తిగా భావిస్తున్నారు. మృతదేహం బాగా కుళ్లిపోయి అస్థిపంజర స్థితిలో ఉంది. నీలం రంగు ప్యాంటు ధరించి ఉండగా, కుడి చేతికి ఎరుపు రంగు దారం ఉంది. దవడ భాగంలో శస్త్రచికిత్స చేసినట్లుగా ఐరన్ ప్లేట్ గుర్తించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మోర్చరీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌ను 8712659167, 8712551362 నంబర్లలో సంప్రదించాలని ఎస్‌హెచ్‌ఓ కోరారు.

# ఆశా కార్యకర్తలకు 18,000 వేతనం అమలు చేయాలి

## • సీఐటీయూ ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధనం



**తొలి అక్షరం/ములుగు జిల్లా,మార్చి 30:** ఆశా కార్యకర్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 18,000 వేతన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఆశా కార్యకర్తలు జాతీయ రహదారిపై దిగ్బంధనం చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏటూరునాగారం వై జంక్షన్ వద్ద ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు.అశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం మండలాలకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని రాష్ట్ర ప్రభుత్వంపై తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు 18,000 వేతనం ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని విమర్శించారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.చలో హైదరాబాద్ పిలుపు సందర్భంగా ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడిందని, మహిళలు అని కూడా చూడకుండా ఇండ్లలోకి వెళ్లి అరెస్టులు చేయించడం దారుణమని అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్లలో నిర్బంధించడం అమానుషమని మండిపడ్డారు.రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల దౌర్జన్యాలకు నిరసనగా ఆశా కార్యకర్తలు జాతీయ రహదారులపై ఆందోళనలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి 18,000 వేతనం అమలు చేయాలని, అలాగే పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం కార్మికులు, స్కీం వర్కర్లపై తన వైఖరిని మార్చుకోకపోతే సమ్మెకు దిగాల్సి వస్తుందని, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎండీ దావుద్ సంఘీభావం తెలిపారు. సీఐటీయూ నాయకులు కట్ల నరసింహాచారి, మడే రవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మడే శ్రావ్యతో పాటు బోగ్గం సరిత, రాజ్యలక్ష్మి, సిహెచ్ నాగమణి, కే రజిత, యస్ స్వరూప, చంద్రవాణి, దేవి, కుమారి తదితరులు పాల్గొన్నారు. మొత్తం సుమారు 200 మంది ఆశా కార్యకర్తలు ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

# గడ్డి మందు నిషేధాన్ని స్వాగతిస్తున్నాం అసెంబ్లీలో తీర్మానం హర్షణీయం

**బీ.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్**



**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ మార్చి 30:** గడ్డి మందు ను నిషేధిస్తూ రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం తీర్మానం చేయడం పట్ల బీ.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఆయన స్వాగతిస్తూ, గడ్డి మందు వల్ల జరుగుతున్న దుష్పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మందు కారణంగా వందల సంఖ్యలో యువతీ, యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న విషాద పరిస్థితులను ప్రస్తావిస్తూ, గత రెండు నెలలుగా ఈ అంశంపై తాను గళమెత్తి పోరాడుతున్నానని తెలిపారు.తాను సాగించిన ఈ పోరాటానికి ఫలితంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం ఆనందకరమని పేర్కొన్నారు. గత ఫిబ్రవరి 21న బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో గడ్డి మందును నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అలాగే మార్చి 3న అఖిలపక్ష ప్రతినిధులు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో కూడా గడ్డి మందు దుష్పరిణామాలను సమాజానికి వివరించినట్లు తెలిపారు.

# చదువు నేర్పే ఉపాధ్యాయులనే బెదిరిస్తున్న విద్యార్థిని..

## అటెండెన్స్ లేకపోవడంతో నాకు సహకరిస్తారా లేదా అని మొండివైఖరి

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్న ఇరువర్గాలు



**తొలి అక్షరం/ఉప్పల్ మార్చి 30:** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో మూడవ సంవత్సరం చదువుకుంటున్న త్రినైని విద్యార్థిని వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. 2023లో డిగ్రీలో చేరిన ఈ విద్యార్థిని మొదటి సంవత్సరంలో చదువు, హాజరులో మెరుగైన ప్రదర్శన చూపించినప్పటికీ, రెండో సంవత్సరం కాలేజీకి సరిగా రాకుండా ఆరోగ్య సమస్య ఉందని చెప్పడంతో సానుకూలంగా స్పందించామని, మూడో సంవత్సరంలో కాలేజీకి సరిగా రాకపోవడంతో ప్రిన్సిపల్ హాజరు సరిగా లేకపోతే పరీక్షలకు ఇబ్బంది అవుతుందని తప్పనిసరిగా కాలేజీకి రావాలని,కాలేజీ నిబంధనల ప్రకారం కనీసం 70 శాతం అటెండెన్స్ తప్పనిసరి ఉండాలని,ఈ విద్యార్థిని అటెండెన్స్ కేవలం 28 శాతంగా నమోదైందని వెల్లడించారు. పలుమార్లు ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి, ఉపాధ్యాయులు మంజుషా, ధ్వని సంప్రదించినా, ప్రతి సారి ఆరోగ్య సమస్యలే కారణమని చెప్పి తప్పించుకుంటూ వచ్చినట్లు తెలిపారు.గత ఏడాది మెడికల్ సర్టిఫికేట్ ఆధారంగా యాజమాన్యం సడలింపు ఇచ్చినా, ఈ సంవత్సరం అదే కారణం చూపుతూ కాలేజీకి రాకుండా ఉండటం, పైగా యాజమాన్యం, ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇదిలా ఉండగా, విద్యార్థిని త్రినైని, తల్లి దీప్తి కుటుంబ సభ్యులు కాలేజీ ముందు ధర్నాకు దిగడం హంగామా సృష్టించడం కలకలం రేపింది. కాలేజీ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేయడం యాజమాన్యాన్ని, మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పలుమార్లు కాలేజీకి ఎందుకు రావడం లేదని దానికి సంబంధించిన కారణాలు తెలపాలని మున్సిపల్ పలుమార్లు అడిగిన వారి మాటలను లెక్కచేయకుండా ఇష్టానుసారంగా మాట్లాడడం, అనుచిత వాక్యాలు చేయడం జరిగిందని తెలిపారు.చివరకు ఈ వివాదం పోలీస్ స్టేషన్ వరకు చేరిందని, ముందుగా విద్యార్థిని కాలేజీ యాజమాన్యం పై ఫిర్యాదు చేయగా, యాజమాన్యం పోలీసులను ఆశ్రయించారు.ఈ ఘటనపై స్పందించిన ప్రిన్సిపాల్ జయంతి రెడ్డి, మెంబర్ జోసెఫ్ బ్రాడ్, లీగల్ అడ్వైజర్ రామకృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థిని అటెండెన్స్ రికార్డులు, ఆడియోలు, వీడియోలు సహా అన్ని ఆధారాలను బయటపెట్టారు. రాజకీయ నాయకులతో బెదిరింపులకు పాల్పడ్డారని, పలుమార్లు అవకాశాలు ఇచ్చినా స్పందించకపోవడంతో, ఇక చట్టపరంగా ముందుకు వెళ్లడం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు.విద్యార్థిని కాలేజీకి ఎందుకు రావడంలేదని అడగడంతో నన్ను భయం భ్రాంతుల గురి చేస్తున్నారని నేను సూసైడ్ చేసుకొని మీ పేర్లు రాస్తానని విద్యార్థిని ఉపాధ్యాయులను బెదిరిస్తున్నారని ఈ సమావేశంలో వెల్లడించారు.సోమవారం జరిగిన పరీక్షకు ఆ విద్యార్థినిని హాజరు కావడానికి కాలేజీ యాజమాన్యం అవకాశం కల్పించినట్లు తెలిపారు. వివాదం కొనసాగుతున్నప్పటికీ, విద్యార్థి భవిష్యత్తుకు ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో సోమవారం పరీక్ష రాయడానికి అనుమతి ఇచ్చామని తెలిపారు. అయినప్పటికీ విద్యార్థిని తల్లి ఉపాధ్యాయులతో అనరాని మాటలు మాట్లాడుతూ మనోవేదన గురి చేస్తున్నారని, చదువు చెప్పే ఉపాధ్యాయులని తల్లిదండ్రులు ఇలా మనోవేదనకు గురి చేస్తే పిల్లల భవిష్యత్తు ఏమవుతుందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అన్నారు.

# అంగన్వాడి స్కూల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి...

**- రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహేశ్వర్..**



**తొలి అక్షరం/కరీంనగర్,మార్చ్30:** అంగన్వాడీ స్కూల్ లలో అందే సేవలను వినియోగించుకోవాలని కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ మహేశ్వర్ సూచించారు. ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లొ భాగంగా కోతిరాంపూర్ అంగన్వాడీ సెంటర్లొ ప్రీ స్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి ఆర్డీవో మహేశ్వర్ జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడిపిఓ సబితా, 39 డివిజన్ కార్పొరేటర్ లుమాసం గణేష్, కార్పొరేటర్ పాడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.




ఈ సందర్భంగా ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్కు దీటుగా అంగన్వాడీ స్కూల్ లు గొప్పగా పనిచేస్తున్నాయని, ఆట పాటలతో విద్య ను బోధించడం జరుగుతుందని చెప్పారు. డి డబ్ల్యు ఓ సరస్వతి మాట్లాడుతూ గర్భవతులు , బాలింతలు అంగన్వాడీ సెంటర్ లొ లభించే పౌష్టికహారం బాలామృతం తీసుకోవాలని సూచించారు సీడీపీఓ సబితా మాట్లాడుతూ ప్రీ స్కూల్ ప్రాధాన్యత, మొదటి 1000 రోజుల లో తీసుకోవాల్సిన జాగ్రత్త, పోషకహారం గురుంచి తల్లులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు .పి & జి ప్రతం మాస్టర్ ట్రయినర్ రాజేందర్ పిల్లలకు ఐదు అభివృద్ధి ల పైన ఆటలు ఆడించారు. దాదాపు 200 మంది పిల్లలు ఆటలు, పాటలు, కథ, సంభాషణ, పూర్వ గణిత భావనలు తల్లి తండ్రులను మంత్ర ముగ్ధులను చేసాయి. భాష, మేధా, సాంఘిక అభివృద్ధి, సృజనత్మాకత గురించి పిల్లలకు వివరిస్తూ వారికీ రిపోర్ట్ కార్డు సీడీపీఓ సబితా సూపెర్వైసోర్ అరుణ నిర్మల రేణుక చేతుల మీద అందించడం జరిగింది. ప్రీస్కూల్ వస్తువుల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది ఈ కార్యక్రమం లో బి సి సతీష్ ,టీచర్స్ స్వరూప శ్యామల, సరిత ,పిల్లలు తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చూపునిచ్చే 'అర్జునుడు'.. అధునాతన వైద్యంలో మేటి

- **కంటి వైద్యంలో కొత్త ప్రమాణం.. నైతికతకు నిలువుటద్దం**
- **నమ్మకానికి మారుపేరు.. డాక్టర్ అర్జున్ శ్రీరాంపూర్**
- **కొత్త చూపు.. సరికొత్త జీవితం**
- **నేత్ర వైద్యంలో నైతిక విలువల సంతకం**
- **డాక్టర్ అర్జున్ శ్రీరాంపూర్**
- **ఆయన చికిత్స అద్భుతం...సీనియర్ జర్నలిస్ట్ డా. జితేందర్ రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మార్చి30:** ఆధునిక నేత్ర వైద్య రంగంలో అసాధారణ నైపుణ్యం, నైతిక విలువలతో కూడిన సేవలకు డాక్టర్ అర్జున్ శ్రీరాంపూర్ సరికొత్త చిరునామాగా నిలుస్తున్నారు. శ్రీ మీనాక్షి ఐ హాస్పిటల్‌లో కార్నియా, కాటరాక్ట్ మరియు రిఫ్రాక్టివ్ శస్త్రచికిత్సల నిపుణుడిగా వేలాది మంది రోగుల జీవితాల్లో ఆయన కొత్త వెలుగులు నింపుతున్నారు. కేవలం వైద్యం అందించడమే కాకుండా, రోగి-కేంద్రిత దృక్పథంతో ఆయన అందిస్తున్న సేవలు నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. **అక్షర యోధుడికి అందిన కొత్త చూపు:** డాక్టర్ అర్జున్ శ్రీరాంపూర్ వైద్య ప్రతిభను ప్రముఖ సీనియర్ జర్నలిస్టు డాక్టర్ జితేందర్ రావు తనుగుల కొనియాడారు. కంటి సమస్యతో బాధపడిన తనకు, డాక్టర్ అర్జున్ అందించిన చికిత్స పునర్జన్మ వంటిదని ఆయన పేర్కొన్నారు.ఆయన నిర్ధారణలో ఉండే ఖచ్చితత్వం, రోగుల పట్ల చూపే అంకితభావం అద్భుతం. నాకు కొత్త దృష్టిని ప్రసాదించిన ఆయన, కంటి సమస్యలతో సతమతమయ్యే వారికి ఆశాకిరణం అని డాక్టర్ తనుగుల హర్షం వ్యక్తం చేశారు. **అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి:** డాక్టర్ అర్జున్ శ్రీరాంపూర్ ఖ్యాతి కేవలం భారత్‌కే పరిమితం కాలేదు.క్లిష్టమైన కేసులను సునాయాసంగా పరిష్కరించడంలో ఆయనకున్న వేగం, ఖచ్చితత్వం విదేశీ రోగులను సైతం ఆకర్షిస్తున్నాయి.అత్యాధునిక సాంకేతికతను మానవీయ కోణంతో మిళితం చేస్తూ ఆయన అందిస్తున్న చికిత్సలు అంతర్జాతీయ ప్రమాణాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. **ప్రతిభకు పట్టం..అవార్డుల పంట:** ఓస్మానియా, కాకతీయ మెడికల్ కాలేజీల పూర్వ విద్యార్థి అయిన డాక్టర్ అర్జున్, ప్రతిష్టాత్మక ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందారు.ఆయన సాధించిన కొన్ని ముఖ్య విజయాలు. ఎఫ్ఆర్సిస్ (గ్లాస్గో,యూకే),ఎఫ్సిఎస్ వంటి అంతర్జాతీయ గుర్తింపులు. అమెరికన్ అకాడమీ ఆఫ్ ఆప్తాల్మాలజీ (ఎఎఓ)లో బెస్ట్ ఆఫ్ ది షో అవార్డు. తెలంగాణ ఆప్తాల్మిక్ కాన్ఫరెన్సుల్లో వరుసగా బంగారు పతకాలు. 50కి పైగా అంతర్జాతీయ పరిశోధన పత్రాల (పియూబిఎంఈడి) ప్రచురణ. **రోగి సంక్షేమమే పరమావధి:** శ్రీ మీనాక్షి ఐ హాస్పిటల్ వేదికగా,నైతికతతో కూడిన వైద్యమే లక్ష్యంగా ఆయన పనిచేస్తున్నారు.అనవసర పరీక్షలు లేకుండా సమస్యను సరిగ్గా గుర్తించి తక్కువ సమయంలో మెరుగైన ఫలితాలను అందించడమే ఆయన ప్రత్యేకత. చూపును పునరుద్ధరించడమే కాకుండా రోగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్న డాక్టర్ అర్జున్ శ్రీరాంపూర్ నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.



# సిఎస్‌కే బ్యాటర్ల విఫలం

**127 పరుగులకే కుప్పకూలిన చెన్నై**
**టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన సూపర్ కింగ్స్**
**ఓవర్టన్ ఇన్నింగ్స్ నిలబెట్టడంతో గౌరవప్రదమైన స్కోరు**



**గౌహతి,మార్చి30:** చెన్నై జట్టు 19.4 ఓవర్లలో 127 పరుగులకు చేరుకుని ఆలౌట్ అయ్యింది. రాజస్థాన్ ముందు 128 పరుగుల లక్ష్యాన్ని విధించింది. ఐపీఎల్ 2026 సీజన్ లో భాగంగా సోమవారం గుహవటిలో చెన్నై సూపర్ కింగ్స్ రాజస్థాన్ రాయల్స్ తో తలపడింది. ముందుగా టాస్ గెలిచిన రాజస్థాన్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాంటింగ్ కు దిగిన చెన్నై ఆటగాళ్లు రాజస్థాన్ బౌలర్ల ధాటికి పెవిలియన్‌కు క్యూ కట్టారు. టాప్ ఆర్డర్ నుంచి మిడిల్ ఆర్డర్ వరకు ఏ ఒక్కరూ క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నైకి ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. పవర్‌ప్లే ముగిసేసరికే ముగ్గురు కీలక బ్యాటర్లు పెవిలియన్‌కు చేరారు. రాజస్థాన్ పేసర్ జోఫ్రా ఆర్చర్ తన వేగంతో చెన్నై ఓపెనర్లను బెంబేలెత్తించాడు. ఆ తర్వాత వచ్చిన మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు కూడా స్పిన్నర్ల ఉచ్చులో చిక్కుకున్నారు. ముఖ్యంగా రాజస్థాన్ తరఫున ఆడుతున్న మాజీ సీఎస్‌కే ఆటగాడు రవీంద్ర జడేజా, తన పాత జట్టుపై కనికరం లేకుండా బౌలింగ్ చేసి కీలక వికెట్లు పడగొట్టాడు. ఒకానొక దశలో చెన్నై స్కోరు 80 పరుగుల వద్దే 7 వికెట్లు కోల్పోయి అత్యల్ప స్కోరుకే పరిమితమవుతుందని అభిమానులు ఆందోళన చెందారు. జట్టు పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో జేమీ ఓవర్టన్ (43 పరుగులు) ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడు. టెయిలెండర్లతో కలిసి విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పిన ఓవర్టన్, రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కొన్ని భారీ సిక్సర్లు, ఫోర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతని పోరాట పటిమ వల్లే చెన్నై జట్టు 19.4 ఓవర్లలో 127 పరుగులకు చేరుకుని ఆలౌట్ అయ్యింది. గౌరవప్రదమైన స్కోరు సాధించడంలో ఓవర్టన్ ఇన్నింగ్స్ కీలకంగా మారింది. ఃరాజస్థాన్ బౌలింగ్ విభాగం అత్యంత క్రమశిక్షణతో బౌలింగ్ చేసింది. నాంద్రే బర్గర్, జోఫ్రా ఆర్చర్ తలా 2 వికెట్లు తీసి పేస్ అటాక్‌ను ముందుండి నడిపించారు. రవీంద్ర జడేజా తన స్పిన్ మ్యాజిక్‌తో మధ్య ఓవర్లలో చెన్నైని కోలుకోకుండా చేశాడు. రాజస్థాన్ రాయల్స్ ముందు ఇప్పుడు 128 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది. పిచ్ బౌలింగ్‌కు సహకరిస్తుండటంతో, చెన్నై బౌలర్లు కూడా గట్టిగా పోరాడితే మ్యాచ్ ఆసక్తికరంగా మారే అవకాశం ఉంది.

# బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపాలి


- వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌పై శ్రీకాంత్ పెదవి విరుపు



**చెన్నై,మార్చి30:** టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి గత కొంత కాలంగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. టీ20 ప్రపంచ కప్ 2026 ఆదిలో అద్భుతంగా బౌలింగ్ వేసిన వరుణ్.. క్రమంగా గతి తప్పి భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఐపీఎల్‌లోనూ అదే రీతి కొనసాగుతోంది. కేకేఆర్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తోన్న అతడు.. ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 ఓవర్లు వేసి 48 పరుగులు ఇచ్చాడు. ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. దీంతో అతడి బౌలింగ్ శైలిపై టీమిండియా మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ కీలక వ్యాఖ్యలు చేశాడు.'బంతిని విభిన్నంగా వేయడం, లెగ్ స్పిన్ సంధించడాన్ని నేర్చుకోనంత వరకు వరుణ్ చక్రవర్తి ఇబ్బందిపడుతూనే ఉంటాడు. ఎప్పుడూ గూగ్లీలు వేయడం వర్కౌట్ అవ్వదు. బౌలింగ్‌లో వేరియేషన్స్ చూపించాలి. కొన్నిసార్లు లెగ్ స్పిన్ వేయాలి. ఇప్పుడైతే అతడి బౌలింగ్‌లో ఎలాంటి మిస్టరీ లేదు. అదంతా హిస్టరీగా మారిపోయింది. బ్యాటర్లకు కాస్త దూరంగా బంతిని విసరాలి. అప్పుడు షాట్లు కొట్టేందుకు ప్రయత్నించి వికెట్లు ఇస్తారు. దీంతో తర్వాత వచ్చే బ్యాటర్లు కాస్త జంకుతారు. ఇక్కడ ఆయా జట్ల సారథులకూ ఓ మాట చెబుతున్నా. ఇప్పుడు వరుణ్‌కు పవర్ ప్లేలో బౌలింగ్ ఇవ్వొద్దు. ముంబైతో మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఇలానే వరుణ్ వేసిన తొలి ఓవర్లో దూకుడుగా పరుగులు రాబట్టాడు. దాంతో వరుణ్ ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది' అని క్రిష్ శ్రీకాంత్ వెల్లడించాడు.

# వర్షంతో ఆలస్యంగా మ్యాచ్ ప్రారంభం








**గౌహతి,మార్చి30:** ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌ను వరుణుడు పలకరించాడు. ఎడిషన్‌లో మూడో మ్యాచ్ టాస్ వర్షం కారణంగా ఆలస్యం కానుంది. ఔట్‌ఫీల్డ్ తడిగా ఉండడంతో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ టాస్ ఐదు నిమిషాలు ఆలస్యమైంది. టాస్ గెలిచిన రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ బౌలింగ్ తీసుకున్నాడు. తొలి సీజన్ ఛాంపియన్ రాజస్థాన్ రాయల్స్, ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ గువాహటిలో అమీతుమీకి సిద్ధమయ్యాయి. వేలానికి ముందు రవీంద్ర జడేజా, సంజూ శాంసన్‌లను మార్చుకున్నందున ఈ మ్యాచ్‌పై అభిమానులు ఆసక్తి చూపిస్తున్నారు. టాస్ గెలిచిన రియాన్ పరాగ్ ఛేదనకే మొగ్గు చూపడంతో సీఎస్కే మొదట ఆడనుంది. ఈసారి ట్రోఫీ గెలవడమే తమ లక్ష్యమని చెప్పిన పరాగ్.. విజయంపై ధీమా వ్యక్తం చేశాడు. షార్ట్, ఓవర్టన్, నూర్, మ్యాట్ హెన్రీలను ఆడిస్తున్నామని సీఎస్కే సారథి రుతురాజ్ గైక్వాడ్ తెలిపాడు.

# వివాదంలో ఫుట్‌బాల్ ఫెడరేషన్ చీఫ్ కల్యాణ్ చౌబే

**వేధింపు ఆరోపణలు చేసిన మహిళల ఫుట్‌బాల్ కమిటీ ఛైర్మన్ వాలంకా**



**న్యూఢిల్లీ,మార్చి30:** ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ చీఫ్ కల్యాణ్ చౌబేపై వివాదంలో చిక్కుకున్నారు. ఆయనపై ఏఐఎఫ్ఎఫ్ మహిళల ఫుట్‌బాల్ కమిటీ ఛైర్మన్ వాలంకా అలెమావో వేధింపుల ఆరోపణలు చేశారు. మార్చి 29న దిల్లీలోని ఫుట్‌బాల్ హౌస్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. తనను సీనియర్ అధికారులు హేళన చేశారని, వేధించారని ఆరోపించారు. భారత మహిళల ఆసియా కప్ క్యాంపెయిన్‌లో భాగంగా పాలనాపరమైన లోపాలను ఇటీవల ఆమె ఎత్తిచూపిన నేపథ్యంలో ఈ వ్యవహారం వెలుగులోకి రావడం గమనార్హం.చౌబే, ఇతర సీనియర్ అధికారుల చర్యలను ప్రస్తావిస్తూ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కు అలెమావో లేఖ రాశారు. 'చౌబే, ఏఐఎఫ్ఎఫ్ ఉపాధ్యక్షుడు ఎన్.ఎ.హారిస్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎం.సత్యనారాయన్ ప్రవర్తనను మీ ముందు ఉంచాలనుకుంటున్నాను. నా గొంతు అణచివేయడానికి ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. అధ్యక్షుడు నాతో అగౌరవంగా ప్రవర్తించారు. ఆయనతో కలిసి మిగిలినవారు స్వరం పెంచి, బెదిరింపు ధోరణిలో మాట్లాడారు. సమావేశం జరుగుతున్నంతసేపు నన్ను టార్గెట్ చేశారని ఆమె ఆరోపించారు. ఇండియా ఫుట్‌బాల్ పాలకవర్గంలో వాలంకా కీలక వ్యక్తి. చర్చిల్ బ్రదర్స్ ఫుట్‌బాల్ క్లబ్ గోవాకు ఆమె సీఈఓగా ఉన్నారు. ఆమె తండ్రి చర్చిల్ అలెమావో గోవా ముఖ్యమంత్రిగా పని చేశారు. కొన్నేళ్ల పాటు ఆ క్లబ్‌ను నడిపించారు. ఫిఫా మహిళల ఫుట్‌బాల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యురాలిగా నియమితులైన తొలి భారతీయురాలీమె.2025నుంచి2029 వరకు ఆ హోదాలో కొనసాగుతారు.

# తేలిపోయిన సంజూ శాంసన్




**చెన్నై జట్టులో నిరాశ పర్చిన సంజూ**

**గౌహతి,మార్చి30:** ఐపీఎల్‌లో తొలిసారి చెన్నై సూపర్ కింగ్స్ కు ఆడుతున్న సంజూ శాంసన్ మొదటి మ్యాచ్‌లో తేలిపోయాడు. ఎన్నో అంచనాల మధ్య పసుపు జెర్సీతో క్రీజులోకి వచ్చిన సంజూ.. రెండో ఓవర్లోనే క్లీన్‌బౌల్డయ్యాడు. నంద్రె బర్గర్ వేసిన ఆ ఓవర్లో చివరి బంతికి డిఫెన్స్ ఆడాలనుకున్న శాంసన్ అంచనా తప్పగా.. బంతి మెరుపు వేగంతో ఆఫ్ స్టంప్‌ను ఎగరగొట్టింది. కోట్లాదిమంది అభిమానగణమున్న సీఎస్కే తరఫున సంజూ శాంసన్ అరంగేట్రం అదరలేదు. సిక్సర్లతో హోరెత్తిస్తాడని ఆశించిన అభిమానులను నిరాశపరుస్తూ ఆరు పరుగులకే ఔటయ్యాడీ హిట్టర్. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి ఇన్నింగ్స్ ఆరంభించిన సంజూను నంద్రె బర్గర్ బౌల్డ్ చేశాడు. డిఫెన్స్ ఆడాలనుకున్న అతడి అంచనా తప్పగా బంతి ఆఫ్ స్టంప్‌ను గిరాటేసింది. తమ మాజీ కెప్టెన్ వికెట్ తీసిన సంతోషంలో బర్గర్ గాల్లోకి ఎగరగా.. సీఎస్కే అభిమానులు 'అయ్యో' అని తలపట్టుకున్నారు.



# రామ్ చరణ్ బీస్ట్ లుక్..

## ఆ కండల వెనుక రహస్యం ఇదే!



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన కొత్త చిత్రం 'పెద్ది' కోసం అద్భుతమైన శారీరక మార్పుతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇటీవల ఆయన పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టీజర్‌లో, మట్టి అఖారాలో కుస్తీ పడుతున్న పహిల్వాన్‌గా కనిపించి అభిమానులకు భారీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. గ్రామీణ క్రికెటర్‌గా కనిపించిన చరణ్, ఒక్కసారిగా ఈ రఫ్ అండ్ టఫ్ లుక్‌లో దర్శనమివ్వడంతో సోషల్ మీడియాలో ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ హాట్ టాపిక్‌గా మారింది.

అయితే, ఈ బీస్ట్ లుక్ వెనుక ఉన్న అసలు రహస్యం అందరినీ మరింతగా ఆకట్టుకుంటోంది. పూర్తిగా శాకాహారం తీసుకుంటూనే చరణ్ ఈ ఫిజిక్‌ను సాధించడం విశేషం. గడిచిన ఎనిమిది నెలలుగా ప్రతిరోజూ ఉదయం 5:30 గంటలకే నిద్రలేచి కఠినమైన శిక్షణ తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్నప్పటికీ, తన శిక్షణకు ఏమాత్రం ఆటంకం కలగకుండా నియమాలను పాటిస్తూనే ఈ బాడీని బిల్డ్ చేశారు. ఈ శిక్షణలో భాగంగా 'గద' (ముగ్దార్) అనే సాంప్రదాయ వ్యాయామ పరికరాన్ని ఆయన విరివిగా ఉపయోగించినట్లు తెలుస్తోంది. టీజర్‌లో గదను తిప్పుతూ కనిపించిన దృశ్యాలు ఆయన శ్రమకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.సాధారణంగా కండలు పెంచాలంటే మాంసాహారం తప్పనిసరి అనే అభిప్రాయాన్ని చరణ్ పటాపంచలు చేశారు. కేవలం కూరగాయలు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు వంటి ప్రకృతి సిద్ధమైన ఆహారంతోనే అంతర్జాతీయ స్థాయి ఫిజిక్ సాధ్యమని నిరూపించారు. గతంలో సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్ వంటి స్టార్లు కూడా శాకాహారంతోనే ఫిట్‌నెస్ సాధించి ఆదర్శంగా నిలవగా, ఇప్పుడు చరణ్ కూడా అదే బాటలో నడుస్తూ యువతకు స్ఫూర్తినిస్తున్నారు.ఇక సినిమా విషయానికొస్తే, క్రికెటర్‌గా మొదలై పహిల్వాన్‌గా మారే పాత్ర ప్రయాణాన్ని ఇందులో చూపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. గత చిత్ర పరాజయం తర్వాత ఈ సినిమాతో చరణ్ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేస్తారని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## హనీ రోజ్‌కు చేదు అనుభవం

తెలుగు, మలయాళ చిత్రాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ హనీ రోజ్‌కు కేరళలో అనూహ్యమైన రీతిలో ఒక చేదు అనుభవం ఎదురైంది. అభిమానుల అత్యుత్సాహం శృతిమించడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి లోనయ్యారు. కేరళలోని ఒక నూతన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వెళ్లిన సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది.హనీ రోజ్‌ను చూడటానికి వేల సంఖ్యలో అభిమానులు మాల్ వద్దకు చేరుకున్నారు. ప్రారంభంలో పరిస్థితి సజావుగానే ఉన్నప్పటికీ, ఆమె లోపలికి వెళుతున్న సమయంలో ఒక్కసారిగా జనం సెల్ఫీల కోసం ఎగబడ్డారు. ఈ క్రమంలో కొందరు వ్యక్తులు అభిమానం ముసుగులో హద్దులు దాటారు. సెల్ఫీ తీసుకునే నెపంతో ఆమెకు అత్యంత దగ్గరగా రావడమే కాకుండా, ఏకంగా ఆమె నడుమును తాకుతూ అసభ్యంగా ప్రవర్తించారు.అనూహ్యంగా ఎదురైన ఈ పరిణామంతో హనీ రోజ్ ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. తనను ఇబ్బంది పెడుతున్నారని గ్రహించిన ఆమె, వెంటనే ఆ వ్యక్తుల నుంచి దూరంగా జరిగి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. తారల పట్ల గౌరవం ఉండాలి కానీ, ఇలాంటి వికృత చేష్టలు సరికాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు



## సరికొత్త కథ, కథనాలతో..

ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రమేష్ ఎగ్గిడి శ్రీకాంత్ మొగదాసు - చందర్ గౌడ్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న కథాచిత్రం 'మిరాకిల్'లో హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సీనియర్ హీరోలు సురేష్, శ్రీరామ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో రణధీర్ బీసు హీరో. 'సత్య గ్యాంగ్, 'ఫైటర్ శివ' చిత్రాల దర్శకుడు ప్రభాస్ నిమ్మల దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రం మూడో షెడ్యూల్ హైదరాబాద్ పరిసర గ్రామమైన 'కొండమడుగు'లో పూర్తిచేసుకున్న సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు, యూనిట్ సభ్యులందరి సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించింది 'మిరాకిల్' చిత్రబృందం. తన కెరీర్ బెస్ట్ ఫిల్మ్‌గా 'మిరాకిల్' నిలిచిపోతుందని ప్రకటించడం ద్వారా ఈ చిత్రంపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది హీరోయిన్ హెబ్బా పటేల్. ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ.. 'ఇప్పటి వరకు మన ఇండియన్ స్క్రీన్‌పై రాని సరికొత్త కథ, కథనాలతో తెరకెక్కుతోంది ఈ చిత్రం' అని తెలిపారు.



## దిల్ రాజు, వంశీ పైడిపల్లితో సల్మాన్ ఖాన్ కొత్త సినిమా.. అధికారిక ప్రకటన

బాలీవుడ్ సీనియర్ హీరో సల్మాన్ ఖాన్ తన అభిమానులకు ఒకేసారి రెండు శుభవార్తలు అందించారు. ఒకవైపు తన కొత్త సినిమాను ప్రకటిస్తూనే, మరోవైపు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన తన తండ్రి సలీం ఖాన్ క్షేమంగా ఇంటికి చేరిన విషయాన్ని పంచుకున్నారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు వంశీ పైడిపల్లితో కలిసి ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నట్టు సల్మాన్ అధికారికంగా ప్రకటించారు.

ఈ మేరకు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు. "ఈ ఏప్రిల్ నుంచి దిల్ రాజు, వంశీ పైడిపల్లిలతో కలిసి దిల్, దిమాగ్, జిగర్‌తో వస్తున్నా" అంటూ తన కొత్త సినిమాపై అప్‌డేట్ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనప్పటికీ, ఇది ఒక భారీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. దేశవ్యాప్తంగా పలు లొకేషన్లలో విస్తృతంగా షూటింగ్ జరపాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. ఈ సినిమాను 2027 ఈద్ నాటికి విడుదల చేసే అవకాశాలున్నాయని మీడియా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

ప్రస్తుతం సల్మాన్ ఖాన్ 'మాతృభూమి' అనే యుద్ధ నేపథ్య చిత్రంలో నటిస్తున్నారు. అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో చిత్రాంగద సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం ఏప్రిల్ 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల ఆయన ఎ.ఆర్. మురుగదాస్ దర్శకత్వంలో వచ్చిన 'సికిందర్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించారు.



ఇక వ్యక్తిగత విషయానికొస్తే, ఈ నెల 21న జరుపుకున్న ఈద్ పండుగ సందర్భంగా సల్మాన్ తన తండ్రి సలీం ఖాన్‌ను అభిమానుల ముందుకు తీసుకొచ్చారు. కొద్ది రోజుల క్రితం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన సలీం ఖాన్‌ను వీల్ చైర్‌లో తన గెలాక్సీ అపార్ట్‌మెంట్ బాల్కనీలోకి తీసుకువచ్చి, అభిమానులకు ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వీడియోను షేర్ చేస్తూ.. "ఈద్ ముబారక్. మీ ఆశీస్సులకు ధన్యవాదాలు. నాన్న ఇంటికి వచ్చేశారు" అని సల్మాన్ రాసుకొచ్చారు. ఈ సందర్భంగా సల్మాన్ కుటుంబ సభ్యులందరూ ఆయన వెంట ఉన్నారు. రచయిత జావేద్ అక్తర్‌తో కలిసి సలీం-జావేద్ ద్వయంగా 'షోలే', 'దీవార్', 'జంజీర్', 'డాన్' వంటి ఎన్నో బ్లాక్‌బస్టర్ చిత్రాలకు సలీం ఖాన్ కథ అందించిన విషయం తెలిసిందే.



## కిరణ్ అబ్బవరం.. ఇకపై మరో లెక్క..

యంగ్ హీరోల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కిరణ్ అబ్బవరం ప్రస్తుతం మంచి ఫామ్ లో కొనసాగుతున్నారని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. ఇటీవల విడుదలైన సినిమాలతో వరుస విజయాలు అందుకోవడంతో ఆయనను మినిమమ్ గ్యారంటీ హీరోగా అంతా భావిస్తున్నారు. ఆ హిట్స్ ప్రభావంతో కిరణ్ మార్కెట్ బాగా పెరిగింది. అదే సమయంలో కొత్త ఆఫర్లు కూడా వరుసగా వస్తున్నాయి. ఇప్పటివరకు ఒక లెక్కలో ఉన్న కిరణ్ అబ్బవరం కెరీర్, ఇకపై మరో లెక్కలో ఉండబోతుందనే చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో జోరుగా జరుగుతోంది. కారణం ఆయన చేతిలో ఉన్న భారీ లైనప్. ప్రస్తుతం కిరణ్ అబ్బవరం దగ్గర దాదాపు అరడజను ప్రాజెక్టులు ఉన్నట్లు సమాచారం. ఇందులో సినిమాలతో పాటు ఓ వెబ్ సిరీస్ కూడా ఉండటం విశేషమని చెప్పాలి.అయితే కిరణ్ థియేటర్లలో సందడి చేయబోయే ప్రాజెక్టుల్లో చెన్నై లవ్ స్టోరీ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఆ సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. లవ్, ఎమోషన్ తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ తో కూడిన కథతో ఆ చిత్రం తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక డిజిటల్ ప్లాట్ ఫామ్ వైపు కూడా కిరణ్ అడుగులు వేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ కోసం ఆయన గువ్వలచెరువు ఘాట్ వెబ్ సిరీస్ లో నటిస్తున్నారు. డియర్ కామ్రేడ్ దర్శకుడు భరత్ కమ్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ సిరీస్ నుంచి ఇటీవల విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఆ ప్రాజెక్టు ద్వారా కిరణ్ కొత్త కోణంలో కనిపించబోతున్నారని టాక్. అలాగే ప్రముఖ దర్శకుడు సుకుమార్ శిష్యుడైన వీర కోగటం దర్శకత్వంలో కిరణ్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాయలసీమ నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్ గా ఆ మూవీ తెరకెక్కనుంది. కిరణ్ ఇప్పటి వరకు చేసిన పాత్రలతో పోలిస్తే ఇది భిన్నంగా ఉండబోతుందని టాక్ వినిపిస్తోంది. ఇవి కాకుండా కిరణ్ అబ్బ వరం స్వయంగా దర్శకత్వం వహించే ప్రాజెక్టుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే పనులు దాదాపు పూర్తయ్యాయని సమాచారం.

## నటుడు ప్రకాశ్ రాజ్ ఇంట విషాదం.. తల్లి కన్నుమూత





విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మాతృమూర్తి సువర్ణలత (86) ఇవాళ ఉదయం బెంగళూరులోని తన స్వగృహంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా వయసు రీత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, పరిస్థితి విషమించడంతో తుది శ్వాస విడిచారు. తల్లి మరణవార్త తెలియగానే ప్రకాశ్ రాజ్ హుటాహుటిన బెంగళూరుకు బయలుదేరారు.తల్లితో ప్రకాశ్ రాజ్‌కు ఉన్న అనుబంధం ఎంతో ప్రత్యేకమైంది. షూటింగ్ లతో ఎంత బిజీగా ఉన్నప్పటికీ, ఆయన తరచూ తల్లిని కలుస్తూ ఆమె బాగోగులు చూసుకునేవారు. ఇప్పుడు ఆమె దూరం కావడంతో ఆయన శోకసంద్రంలో మునిగిపోయారు. సువర్ణలత మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ప్రకాశ్ రాజ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం ఆమె అంత్యక్రియలు ఇవాళ సాయంత్రం బెంగళూరులో జరగనున్నాయి.

ప్రకాశ్ రాజ్ తల్లిదండ్రుల ప్రేమకథ ఒక సినిమాను తలపిస్తుంది. కర్ణాటకలోని హుబ్లీలో ఒక అనాథ శరణాలయంలో పెరిగిన సువర్ణలత, నర్సింగ్ విద్యను అభ్యసించారు. ఆ తర్వాత బెంగళూరులోని ఒక ఆసుపత్రిలో నర్సుగా చేరారు. అదే సమయంలో వ్యవసాయం ఇష్టం లేక మంగళూరు నుంచి వచ్చిన ప్రకాశ్ రాజ్ తండ్రి అనారోగ్యంతో అదే ఆసుపత్రిలో చేరారు. అక్కడ సువర్ణలతను చూసి ప్రేమలో పడి, ఆమెను వివాహం చేసుకున్నారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ప్రకాశ్ రాజ్, ఈరోజు పాన్ ఇండియా నటుడిగా ఎదగడం వెనుక ఆయన తల్లి ప్రోత్సాహం, త్యాగం ఎంతగానో ఉన్నాయి.